నేటి కందం- నేటికి అందం

జనులకు హితమును గూర్చగ
మన మహబూబు నగరమున మాన్యులు మెచ్చన్
ఘనముగ ఐ ఐ ఐ టీ
పనువరి రేవంతరెడ్డి ప్రారంభించెన్ !!

(మహబూబ్‌నగర్‌లో ఐ ఐ ఐ టీ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com
ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433
E-mail:netinijam93@gmail.com

అధికారంలున్నోళ్లకే
అనుకూలం తీర్పు
సర్కారు ఎవరిదైనా
స్పీకర్ కు అదే నేర్పు.
పార్టీ మారినోళ్ల పైన
ప్రతిపక్షం పలు కేసులు
చట్టంలో లొసుగులతో
చర్యలన్నీ కామూష్ లు.

చురక



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ ఆదివారం 18-1-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:133 పేజీలు:6 వెల: రూ.1/-

## ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తన తొలి ప్రాధాన్యత : సిఎం రేవంత్ రెడ్డి



మహబూబ్ నగర్ పదేళ్ల పాలనలో కేసీఆర్ పాలమూరును పట్టించుకోలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేసిన ఒక్క ప్రాజెక్ట్ అయినా పాలుమూరులో ఉందా? అని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

'మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం సహా పాలమూరును అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ. మేం అధికారంలోకి వచ్చాకే ప్రాజెక్టుల్లో వేగం పెరిగింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు. కానీ ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్ధండాపూర్ జలాశయం భూనిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ఇచ్చాం. పాలమూరు బిడ్డ సీఎం కావడం వారికి నచ్చలేదు. మనం వాళ్ల మోచేతి నీళ్లు తాగాలని కోరుకున్నారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ పెడితే ఆ పార్టీకి ముఖం చాటేశారు. అందరం కలిసి మహబూబ్‌నగర్ జిల్లాకు ఐఐఎంను తీసుకొద్దాం.

పాలమూరు ఎమ్మెల్యేలను కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే రానివ్వలేదు. మారీచుడు, సుబాహులను శుక్రాచార్యుడు పంపించి.. మేం చేసే ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారు. మాకు కూడా వ్యూహాలు, ఎత్తుగడ లు తెలుసు. ఎవరు ఎలా వచ్చినా ప్రజలు వారిని తరిమికొడతారు. డబుల్ బెడ్‌రూమ్ ఇచ్చిన ఇళ్లలోనే వాళ్లు ఓట్లు అడగాలి. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లోనే మేము ఓట్లు అడుగుతాం. మా సవాల్‌ను బీఆర్ఎస్ స్వీకరిస్తుందా?' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 'హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎం పాలమూరు బిడ్డే. 75 తర్వాత మళ్లీ ఆ అవకాశం ఇప్పుడొచ్చింది. 17 ఏళ్లలో అన్ని చట్టసభల్లో పనిచేశా. ప్రజలకు ఏదైనా మేలు చేయాలనే తపన తప్ప నాకు మరో ఆలోచన లేదు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సాగుతున్నాం. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ పాలమూరు జిల్లాకు వెలుగులు తేవాలని ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. కానీ విద్య పరంగా, సాగునీటి పరంగా నాటి పాలకులు నిర్లక్ష్యం వహించారు.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అప్పట్లో డీకే అరుణ, విఠల్ రావు కలిసి అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వివరించారు. అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు ఆ ప్రాజెక్టు మంజూరైంది. కల్వకుర్తిలో మాడ్గులకు నీళ్లు రావాలంటే రూ. 75 కోట్లు అవసరం వచ్చాయి. కానీ ఆ నిధులను గత ప్రభుత్వం ఇవ్వలేదు. మేము అధికారంలోకి వచ్చాక రూ.1400 కోట్లతో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చాం. రూ.123 కోట్లతో జూరాల వద్ద బ్రిడ్జి నిర్మించాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

## బంగ్లాదేశ్‌లో దారుణం.. మరో హిందువు హత్య

న్యూ డిల్లీ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహ (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హాషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హాషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హాషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తొలి వందే భారత్ స్లీపర్ రైలుకు జెండా ఊపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జనవరి 17:దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నాడు ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దా టౌన్ రైల్వే స్టేషన్ నుంచి హౌరా-గువాహటి(కామాఖ్య) మధ్య రాకపోకలు సాగించే స్లీపర్ రైలుకు పచ్చజెండా ఊపారు. గువాహటి(కామాఖ్య)-హౌరా మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ రైలునూ వర్చువల్‌గా జెండా ఊపి ఆయన ప్రారంభించారు.

పశ్చిమ బెంగాల్, అస్సాంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పలు రైళ్లు, రోడ్డు ప్రాజెక్టులను.. ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. మాల్డాలో జరుగనున్న బహిరంగ సభలో రూ.3,250 కోట్ల విలువ చేసే రైల్, రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించనున్నారు.

కాగా.. మోడ్రన్ ఇండియాలో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫీచర్లతో వందే భారత్ స్లీపర్ రైలును డిజైన్ చేశారు. మేక్ఇన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా భారత్‌లోనే వీటి డిజైన్, తయారీ చేపడుతున్నారు. 16 బోగీలు, 823 మంది ప్రయాణికులతో సుమారు 180 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. ఇందులో అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. వేగం, సురక్షితం, మరిన్ని సదుపాయాలతో సుదూర ప్రయాణాలను సాగించనుంది. ఈ రైలుతో హౌరా-గువాహటి(కామాఖ్య) మార్గంలో సుమారు 2.5 గంటల ప్రయాణ సమయం తగ్గుతుంది. కాగా.. జనవరి 18న హుగ్లీ జిల్లాలోని సింగూరు వద్ద రూ.830 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను మోదీ ప్రారంభిస్తారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేస్తారు.



## తుంగతుర్తి నియోజకవర్గంలో ఘోర రోడ్డు ప్రమాదం

### -ఇద్దరు టీచర్లు దుర్మరణం మరో ఇద్దరు హెడ్‌మాస్టర్లు తీవ్రంగా గాయాలు

తుంగతుర్తి జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ).;సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అరవపల్లి వద్ద వేగంగా వేగంగా వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు హెడ్‌మాస్టర్లు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. సంక్రాంతి సెలవుల అనంతరం ఇవాళ పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో నల్గొండ నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు కారులో తుంగతుర్తిలోని స్కూల్‌కు బయల్దేరారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉండగా, ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరు వెళుతున్న కారు అరవపల్లి వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కస్తూర్బా పాఠశాలలు ఎస్‌వోగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కల్పన అక్కడికక్కడే దుర్మరణం చెందింది. రావులపల్లి హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్న పోరెడ్డి గీతారెడ్డి, తుంగతుర్తి హెడ్‌మాస్టర్ అల్వాల ప్రవీణ్, అన్నారం హెడ్‌మాస్టర్ అల్వాల సునీత తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్‌కు స్వల్ప గాయాల య్యాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గీతారెడ్డి కూడా మరణించారు.

## లక్కీ డ్రాల పేరుతో సోషల్ మీడియాలో మోసాలు.. సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్, జనవరి 17: సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు సీపీ సజ్జనార్.

ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు.

బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.

ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

**చట్టపరమైన చర్యలు తప్పవు..**

లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్ - 1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

ప్రజలకు సూచనలు..

ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ప్లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

## గణతంత్ర దినోత్సవం వేళ హై అలర్ట్..

## ఉగ్ర ముప్పుపై నిఘావర్గాల హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 17: గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరోహెచ్చరించింది.

ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

## రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు , మున్సిపల్ చైర్‌పర్సన్లకు రిజర్వేషన్లు ఖరారు

### - 50 శాతం కార్పొరేషన్లను మహిళలకు రిజర్వేషన్

హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు , మున్సిపల్ చైర్‌పర్సన్ల కు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ మేరకు మునిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి శనివారం ఖరాయిన రిజర్వేషన్ల జాబితాను విడుదల చేశారు. వీటిలో 50 శాతం కార్పొరేషన్లను మహిళలకు రిజర్వేషన్ చేసినట్లు వెల్లడించారు.మొదట ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లు ఖరారు చేశామని , లాటరీ ద్వారా 50శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. రాష్ట్రంలోని పది కార్పొరేషన్ల రిజర్వేషన్లు ఖరారు ఈ విధంగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ ఒకటి చొప్పున, బీసీ మహిళలకు మూడు మేయర్ పోస్టులకు రిజర్వేషన్ కల్పించామన్నారు. మరో 5 జనరల్‌కు కేటాయించామని చెప్పారు. కొత్తగూడెం కార్పొరేషన్ ( ఎస్టీ జనరల్) రామగుండం కార్పొరేషన్ ( ఎస్సీ జనరల్ ) , మహబూబ్ నగర్ కార్పొరేషన్ (బీసీ మహిళ ), మంచిర్యాల, కరీంనగర్ కార్పొరేషన్ ( బీసీ జనరల్) వరంగల్ కార్పొరేషన్ ( జనరల్ ), ఖమ్మం, నిజామాబాద్, గ్రేటర్ హైదరాబాద్ ( మహిళా జనరల్ ) కు కేటాయించామని వివరించారు. వరంగల్ కార్పొరేషన్‌ను అన్ రిజర్వుడ్‌గా ఉంచారు. రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలల్లో చైర్మన్లుగా ఎస్టీలకు 5, ఎస్సీలకు 15, బీసీలకు 38(31.4%), బీసీ మహిళలకు 19 రిజర్వేషన్లు ఖరాయయ్యని వివరించారు. మిగతా చోట్ల జనరల్‌కు కేటాయించామని వివరించారు.

**కార్పొరేషన్లకు రిజర్వేషన్లు**

1. జీహెచ్ఎంసీ - మహిళ ( జనరల్ ),2. నల్లగొండ - మహిళ ( జనరల్ ),3. మహబూబ్‌నగర్ - మహిళ (బీసీ),4. జీడబ్ల్యూఎంసీ - అన్ రిజర్వ్‌డ్, 5. కరీంనగర్ - బీసీ ( జనరల్ ),6. ఖమ్మం - మహిళ ( జనరల్ ),7. నిజామాబాద్ -మహిళ ( జనరల్ ),8. మంచిర్యాల - బీసీ ( జనరల్ ),9. కొత్తగూడెం -ఎస్టీ ( జనరల్ ),10. రామగుండం - ఎస్సీ ( జనరల్ )

## హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి

హైదరాబాద్, జనవరి 17: హైదరాబాద్ నగర శివారులో నిర్వహిస్తున్న హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య కారణంగా రెండు హాట్ ఎయిర్ బెలూన్‌లు ఇబ్రహీంబాద్ చెరువు మంచిర్యాల దేవాలయం సమీపంలో అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అయితే.. బెలూన్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బెలూన్‌లో ఉన్న ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు.

ఈ ఘటన శుక్రవారం.. గోల్కొండ నుంచి గండిపేట్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. హాట్ ఎయిర్ బెలూన్‌లో అవసరమైన స్థాయిలో గాలి లేకపోవడం తో, నియంత్రణ కోల్పోయే పరిస్థితి తలెత్తింది. దీంతో పైలట్ వెంటనే పరిస్థితిని అంచనావేసి చెరువు పక్కన అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు బెలూన్ విషయాన్ని గమనించి అధికా రులకు సమాచారమిచ్చారు. ఈ విషయం తెలుసు కున్న వెంటనే నిర్వాహకులు, సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

హాట్ ఎయిర్ బెలూన్ సిబ్బంది సమయ స్ఫూర్తితో స్పందించడంతో బెలూన్ సురక్షితంగా దిగింది. ప్రయాణికులను ఒక్కొక్కరుగా బయటకు తీసుకురావడంతో ఎలాంటి ప్రాణనష్టమూ జరగలేదు. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో జరిగిన ఈ అపశృతి క్షణకాలం ఉత్కంఠకు గురిచేసినా.. సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. ఇబ్రహీంబాద్ చెరువు సమీపంలో ల్యాండ్ అయిన రెండు బెలూన్లలో ఉన్నవారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## అదృశ్యమై.. కాల్వలో శవమై తేలి..

నిర్మల్ , జనవరి 17: నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఆరు రోజుల క్రితం అదృశ్యమైన అశ్విన్ (3) అనే బాలుడు శనివారం కాల్వలో శవమై తేలాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కాలనీ శివారు ఓ గుంతలో శవం లభ్యమైంది. ఇంటి ముందు ఆడుకుంటూ ఆరు రోజుల క్రితం అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. మృతదేహం లభించడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదవశాత్తు నాళాలో పడి మరణించాడా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

## భారీ శబ్దంతో పేలిన వాషింగ్ మెషిన్.. హైదరాబాద్‌లో కలకలం



హైదరాబాద్, జనవరి 17: నగరంలో మరోసారి వాషింగ్ మెషిన్ పేలుడుఘటన కలకలం రేపుతోంది. ఇటీవల.. అమీర్‌పేటలోని ఓ ఇంట్లో వాషింగ్ మెషిన్ పేలిన ఘటన మరువకముందే కృష్ణానగర్‌లో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో రన్నింగ్‌లో ఉన్న వాషింగ్ మెషిన్ ఒక్కసారిగా పేలింది. బట్టలు ఉతకేందుకు.. మెషిన్ ఆన్ చేసి ఉంచగా.. అకస్మాత్తుగా పేలుడు సంభవించి ంది. రన్నింగ్‌లో ఉండగానే భారీ శబ్దంతో పేలిపోయింది.పేలుడు ధాటికి ఆ వాషింగ్ మిషన్ ముక్కలు ముక్కలైంది. అయితే.. ఘటనా సమయంలో వాషింగ్ మెషిన్ దగ్గర ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు ప్రభావంతో ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నా యి. ఒక్కసారిగా వాషింగ్ మెషిన్ పేలడంతో ఇం ట్లోని వారు తీవ్ర భయభ్రాం తులకు గురయ్యారు.కాగా.. ఇటీ వల కాలంలో ఇలాంటి ఘటన లు హైదరా బాద్‌లో తరుచుగా చోటు చేసుకున్న విష యం తెలిసిందే. గత నవంబర్‌లోనూ అమీర్‌పేట్‌లోని ఒక ఇంటి బాల్కనీలో వాషింగ్ మెషిన్ రన్నింగ్‌లో ఉండగా భారీ శబ్దంతో పేలి తునాతునకలైంది. ఆ ఘటనలోనూ ఎవరూ మెషిన్ దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అలాగే.. డిసెంబర్ 2025లో ఎస్ఆర్ నగర్ పరిధిలో వాషింగ్ మెషిన్ పేలిన ఘట నలో కంపెనీపై కేసు నమోదైంది. ఇలా తరచుగా వాషింగ్ మెషిన్‌లు పేలుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# 'మౌని అమావాస్య' శుభప్రద గడియలు !

## (18 జనవరి 2026 "మౌని అమావాస్య" శుభ సందర్భంగా)

'మౌని' అనగా 'మౌనం' అని అర్థం. 18 జనవరి 2026 రోజును "మౌని లేదా మాఘి అమావాస్య" పవిత్ర దినంగా పాటించడం జరుగుతున్నది. ఈ రోజున మౌనదీక్ష పాటిస్తారు. బ్రహ్మ ముహూర్తంలో పవిత్ర త్రివేణి సంగమ నదీ (గంగా, యమున, నర్మద, సరయు) స్నానాలు, దానధర్మాలు, మౌనవ్రతం, ప్రార్థనలు, దీపాలు వెలిగించడం లాంటి అత్యంత పవిత్ర శుభప్రద కార్యాలు ఆచరిస్తారు. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో యోగ సాధకులు మౌని అమావాస్యను పవిత్రమైన ఆచారంగా పాటిస్తారు. మౌని అమావాస్య రోజు పితృదేవతల ఆశీస్సులు పొందడం జరుగుతుంది. మౌనవ్రతంతో చేసే ధ్యానం వల్ల అంతర్గతంగా మనిషి అత్యంత శక్తివంతుడు అవుతాడని నమ్ముతారు. మాఘ మాసం కృష్ణ పక్షంలో వచ్చే మౌని అమావాస్య రోజు హర్ష యోగంతో పాటు ప్రత్యేక సంయోగాలను సూచిస్తుంది. ఈ రోజున నువ్వుల లడ్డూలు, పేదలకు ఆగహార పదార్థాలు, నల్లని దుస్తువులను దానం చేయడం ద్వారా పాపాలు, కష్టనష్టాలు తొలగి పోతారు.

### మోక్షానికి మార్గం - మౌని అమావాస్య పూజలు:

మౌని అమావాస్య రోజు స్వీయ శుద్ధి, నిశ్శబ్ద ధ్యానం, చేయడం ఫలితంగా పూర్వీకుల ఆశీర్వచనాలు పొందుతారని పిండితులు మార్గదర్శనం చేస్తున్నారు. ప్రాపంచిక బంధాల నుంచి విముక్తి, మోక్ష మార్గం వైపు పయనాలకు దారి దీపంగా మౌని అమావాస్య పూజలు ఉపకరిస్తాయి. ఉదయం స్నానం చేస్తూ, సూర్య దేవుడికి జలాలు అర్పిస్తూ, పూర్వీకులను స్మరించుకుంటారు. ఈ రోజున తర్పణం, పిండ దానం, మౌన వ్రత దీక్ష పాటించడం ద్వారా ఆనంద శ్రేయస్సులు కలుగుతాయని నమ్మకం. ధర్మానికి నాలుగు స్తంభాలైన సత్యం, దయను, తపస్సు, దానధర్మాలు కలియుగంలో అత్యంత ముఖ్యమైనవి. వీటిని పాటించడం ద్వారా మంచి కలుగుతుంది.

మౌని అమావాస్య ప్రధానంగా శివుడు, విష్ణువు, సూర్య భగవానుడికి అంకితం చేయబడింది. ఈ విషయాలను గమనించి మౌని అమావాస్య రోజు పవిత్ర పూజలు చేసి త్రిమూర్తుల దీవెనలను పొందుదాం, సూర్య భగవానుడి తేజస్సును ఆసరాగా చేసుకొని సన్మార్గంలో జీవనయానం కొనసాగిద్దాం.

**- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# అంకుర సంస్థల ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఆవిష్కరణలు దేశ భవితను రూపుదిద్దుతున్నాయి: ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 17: జాతీయ అంకుర సంస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని.. అంకుర భారత్ (స్టార్టప్ ఇండియా) కార్యక్రమానికి దశాబ్దం పూరయిన సందర్భంగా న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విశేషమైన వేడుక అయిన జాతీయ అంకుర సంస్థల దినోత్సవం కోసం నేడు మనమంతా ఇక్కడ సమావేశమయ్యామని ప్రధానమంత్రి అన్నారు. నూతన, అభివృద్ధి చెందుతున్న భారతదేశ భవిత అయిన అంకుర సంస్థల వ్యవస్థాపకులు, ఆవిష్కర్తల సమక్షంలో ఈ వేడుక జరుగుతోందని వ్యాఖ్యానించారు. వ్యవసాయం, ఫిన్‌టెక్, రవాణా, ఆరోగ్యం, సుస్థిరత వంటి రంగాల్లో పనిచేస్తున్న కొందరు ప్రతినిధులతో కొద్దిసేపటి కిందటే తాను సంభాషించానన్నారు. వారి ఆలోచనలు తనను ఆకట్టుకున్నాయన్న ఆయన.. వారి ఆత్మవిశ్వాసం, ఉన్నతమైన లక్ష్యాలు తనను మరింత ముగ్ధుడిని చేశాయని చెప్పారు. అంకుర భారత్ పథకం పదేళ్ల కిందట ప్రారంభమైన విషయాన్ని గుర్తుచేసిన శ్రీ మోదీ.. ఈ పథకం విశేష వృద్ధిని సాధించిందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రస్థానంలో భాగమైన యువతను కలవడం సంతోషాన్నిస్తోందన్నారు. వాస్తవిక సమస్యల పరిష్కారంపై భారత యువత దృష్టి సారించడం అత్యంత కీలకమైన అంశమని శ్రీ మోదీ స్పష్టం చేశారు. సరికొత్తగా స్వప్నించే తెగువను చూపుతున్న యువ ఆవిష్కర్తలను అభినందించారు.

అంకుర భారత్ (స్టార్టప్ ఇండియా) పథకం నేటితో పదేళ్ల మైలురాయిని చేరుకుందని ప్రధానమంత్రి చెప్పారు. ఈ ప్రయాణం ఓ ప్రభుత్వ పథకం విజయగాథ మాత్రమే కాదన్నారు. ఇది లక్షలాది స్వప్నాల ప్రస్థానమనీ, అసంఖ్యాక భావాల సాక్షాత్కారమనీ శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. పదేళ్ల కిందట వ్యక్తిగత కృషికీ, ఆవిష్కరణలకూ అవకాశం చాలా తక్కువగా ఉండేదని గుర్తుచేశారు. ఆ పరిస్థితులను సవాలు చేస్తూ.. అంకుర భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇది ఆకాశమే హద్దుగా యువతకు అవకాశాలను అందించిందనీ, దాని ఫలితాలు నేడు మన కళ్లెదుట ఉన్నాయనీ చెప్పారు. "పదేళ్ల కాలంలోనే స్టార్టప్ ఇండియా మిషన్ ఒక విప్లవంగా మారింది. అంకుర సంస్థల పరంగా నేడు భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశంగా ఉంది" అని శ్రీ మోదీ వివరించారు. పదేళ్ల కిందట దేశంలో 500 కన్నా తక్కువగానే అంకుర సంస్థలు ఉండేవనీ, అయితే నేడు ఆ సంఖ్య రెండు లక్షలు దాటిందనీ తెలిపారు. 2014లో దేశంలో కేవలం నాలుగు యూనికార్న్ సంస్థలు మాత్రమే ఉండేవనీ, కానీ నేడు దాదాపు 125 యూనికార్న్ సంస్థలు దేశంలో క్రియాశీలంగా ఉన్నాయనీ చెప్పారు. ప్రపంచం అచ్చెరువొందుతూ ఈ విజయ గాథను వీక్షిస్తోందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో దేశ స్టార్టప్ ప్రయాణంపై చర్చ వచ్చినప్పుడు.. ఈ సభా ప్రాంగణంలో ఉన్న యువతలో చాలామంది గొప్ప ఉదాహరణలుగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్టార్టప్ ఇండియా జోరు వేగంగా కొనసాగుతోందనీ.. నేటి అంకుర సంస్థలు యూనికార్న్‌లుగా ఎదుగుతూ, ఐపీవోలకు వెళ్తూ అంతకంతకూ మరిన్ని ఉద్యోగావకాశాలను అందిస్తున్నాయనీ వివరించారు. ఒక్క 2025లోనే దాదాపు 44,000 కొత్త అంకుర సంస్థలు నమోదయ్యాయని ఆయన తెలిపారు. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచీ ఒకే ఏడాదిలో ఇంత భారీ స్థాయి వృద్ధిని సాధించడం ఇదే మొదటిసారి. దేశంలోని అంకుర సంస్థలు ఉపాధిని, ఆవిష్కరణలను, పురోగతిని ఏ విధంగా ముందుకు నడుపుతున్నాయో చెప్పేందుకు ఈ గణాంకాలే నిదర్శనమని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

స్టార్టప్ ఇండియా పథకం దేశంలో సరికొత్త సంస్కృతికి ప్రాణం పోయడంపై శ్రీ మోదీ హర్షం వ్యక్తం చేశారు. గతంలో కొత్త వ్యాపారాలు లేదా సంస్థలను ప్రధానంగా పెద్ద పారిశ్రామిక కుటుంబాలకు చెందిన వారే ప్రారంభించేవారనీ.. ఎందుకంటే నిధులూ, మద్దతూ వారికి మాత్రమే సులభంగా లభించేవని గుర్తుచేశారు. అదే సమయంలో మధ్యతరగతి, పేద కుటుంబాల పిల్లలు ఉద్యోగాల కోసమే కలలు కనేవారన్నారు. స్టార్టప్ ఇండియా పథకం ఈ ధోరణిని మార్చేసిందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. నేడు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలూ, గ్రామాలకు చెందిన యువత కూడా సొంతంగా అంకుర సంస్థలను ప్రారంభిస్తున్నారన్న ఆయన.. అత్యంత తీవ్రమైన క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించడానికి వారు కృషి చేస్తున్నారని వివరించారు. సమాజం కోసం, దేశం కోసం ఏమైనా చేయాలనే తపించే ఈ స్ఫూర్తికి తానెంతో విలువ ఇస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

దేశంలో జరుగుతున్న ఈ మార్పులో మన ఆడబిడ్డలు కీలక పాత్ర పోషించారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో 45 శాతానికి పైగా సంస్థల్లో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉన్నారని తెలిపారు. మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌లకు సంబంధించి నిధుల సేకరణలో.. భారత్ ప్రపంచంలో రెండో అతిపెద్ద దేశంగా ఎదిగిందని శ్రీ మోదీ తెలిపారు. ఈ సమ్మిళిత వేగం దేశ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు.

స్టార్టప్ విప్లవంలో దేశం నేడు తన భవితను చూసుకుంటోందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. స్టార్టప్‌లకు ఇంత ప్రాధాన్యం ఎందుకని ఎవరైనా ప్రశ్నిస్తే, దానికి చాలా సమాధానాలున్నాయన్నారు. భారత్ ప్రపంచంలో అత్యంత యువ జనాభా కలిగిన దేశం, అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్న దేశం, కొత్త రంగాలు ఇక్కడ ఉద్భవిస్తున్నాయి... ఇవన్నీ ముమ్మాటికీ నిజమేనని ఆయన స్పష్టం చేశారు. అయితే, అన్నింటికంటే మిన్నగా తన మనస్సును హత్తుకున్నది మన దేశ యువతలోని 'స్టార్టప్ స్ఫూర్తి' అని ఆయన పునరుద్ఘాటించారు. నేటి భారత యువత తమ జీవితాలను సుఖమయమైన పరిధులకే పరిమితం చేసుకోవడానికిగానీ, పాత మూస పద్ధతులనే అనుసరించడానికి గానీ ఇష్టపడటం లేదన్నారు. వారు తమకంటూ కొత్త బాటలు వేసుకుంటూ.. సరికొత్త గమ్యాలనూ లక్ష్యాలనూ చేరుకోవాలని ఆరాటపడుతున్నారని ప్రధానమంత్రి కొనియాడారు. కష్టపడి పనిచేయడం ద్వారానే ఈ సరికొత్త లక్ష్యాలను చేరుకోగలమని స్పష్టం చేశారు. కోరికలు ఉండగానే సరిపోదు.. పట్టుదలతో కూడిన ప్రయత్నం ద్వారానే కార్యసిద్ధి కలుగుతుందన్న అర్థం వచ్చే ఓ సూక్తిని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఓ సంస్థనో, వ్యాపారాన్నో ప్రారంభించాలంటే.. అన్నిటికన్నా ముందు కావలసింది ధైర్యమేనని శ్రీ మోదీ చెప్పారు. ఈ స్థాయికి చేరుకోవడానికి యువత చూపిన అపారమైన సాహసాన్నీ, వారి తెగువనూ ప్రశంసించారు. గతంలో మన దేశంలో సంకటాలను ఎదుర్కోవడాన్ని నిరుత్సాహపరిచేవారనీ, కానీ నేడు అది సాధారణ జీవనశైలిగా మారిందనీ ఆయన వ్యాఖ్యానించారు. నెలవారీ జీతాల పరిధిని దాటి ఆలోచించే వారికి నేడు సమాజంలో గుర్తింపు మాత్రమే కాకుండా, గొప్ప గౌరవం కూడా లభిస్తోందన్నారు. ఒకప్పుడు నిరుపయోగమని భావించిన ఆలోచనలు.. నేడు కొత్త ఒరవడిగా మారుతున్నాయని శ్రీ మోదీ చెప్పారు.

సంకటాన్ని ఎదుర్కోవాలన్న తన దృఢ సంకల్పాన్ని వక్కాణిస్తూ... చాలా కాలంగా అది తనకు అలవాటేనని శ్రీ మోదీ చెప్పారు. ఎవరూ చేపట్టడానికి ఇష్టపడని పనులనూ, ఎన్నికల్లో నష్టపోతామనో లేదా అధికారం కోల్పోతామన్న భయంతోనో దశాబ్దాలుగా ప్రభుత్వాలు తప్పించుకున్న సమస్యలనునూ, రాజకీయంగా ముప్పుగా ముద్రపడిన పనులను పూర్తిచేయడాన్ని తాను బాధ్యతగా భావించానన్నారు. తాను కూడా ఆవిష్కర్తల మాదిరిగానే ఆలోచిస్తానన్నారు. దేశానికి ఏదైనా అవసరమైతే ఎవరో ఒకరు ముందడుగు వేయాలని నమ్ముతానన్నారు. ఆ క్రమంలో తనకు నష్టం జరిగినా, దాని వల్ల లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

నవకల్పనలను ప్రోత్సహించే ఓ బలమైన వ్యవస్థను దేశం గత పదేళ్లలో నిర్మించుకుందని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. పిల్లల్లో ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబులను నెలకొల్పామని, దేశ సమస్యలకు పరిష్కారాలు వెతికేలా యువతను ప్రోత్సహిస్తూ హ్యాకథాన్‌లను ప్రారంభించామని తెలిపారు. అంతేకాకుండా వనరుల కొరతతో మంచి ఆలోచనలు కనుమరుగైపోకుండా ఉండేలా ఇంక్యుబేషన్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

క్లిష్టమైన నిబంధనలు, అనుమతుల కోసం సుదీర్ఘ కాలం ఎదురుచూపులు, ఇన్‌స్పెక్టర్ రాజ్ భయాలు ఒకప్పుడు ఆవిష్కరణలకు అతిపెద్ద అవరోధాలుగా ఉండేవని శ్రీ మోదీ గుర్తుచేశారు. అందుకే తమ ప్రభుత్వం నమ్మకం, పారదర్శకతతో కూడిన వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. జన్ విశ్వాస్ చట్టం కింద 180కి పైగా నిబంధనలను నేరరహితం చేశామని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఆవిష్కర్తలు వివాదాలకు బదులు.. తమ పనిపైనే దృష్టి పెట్టడానికి వీలైందని తెలిపారు. దాంతో వారి విలువైన సమయం ఆదా అయిందన్నారు. అనేక చట్టాల పరిధిలో అంకుర సంస్థలు ఇప్పుడు స్వీయ ధ్రువీకరణ సదుపాయాన్ని పొందుతున్నాయనీ.. అలాగే కంపెనీల విలీనాలు, నిష్క్రమణలను మరింత సులభతరం చేశామని ఆయన తెలిపారు.

"స్టార్టప్ ఇండియా కేవలం పథకం మాత్రమే కాదు.. వివిధ రంగాలనూ, అవకాశాలనూ అనుసంధానించే రంగుల హరివిల్లు" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. రక్షణ ఉత్పాదన రంగంలో ఇప్పటికే స్థిరపడిన సంస్థలతో అంకుర సంస్థలు పోటీపడడాన్ని గతంలో కనీసం ఊహించడానికీ కష్టంగా ఉండేదన్నారు. అయితే నేడు ఐడెక్స్ ద్వారా వ్యూహాత్మక రంగాల్లో కొనుగోళ్లపై కొత్త మార్గాలను తెరిచామని ఆయన తెలిపారు. ఒకప్పుడు ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం లేని అంతరిక్ష రంగాన్ని ఇప్పుడు అందరికీ అందుబాటులోకి తెచ్చామనీ.. ఈ రంగంలో దాదాపు 200 అంకుర సంస్థలు పనిచేస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా డ్రోన్ రంగం గురించి కూడా ప్రధానమంత్రి ప్రస్తావించారు. కాలం చెల్లిన నిబంధనలు మన దేశాన్ని చాలా కాలం పాటు వెనక్కి నెట్టాయని, అయితే సంస్కరణలూ, ఆవిష్కర్తలపై ఉంచిన నమ్మకం ఈ రంగం రూపురేఖలను మార్చేసిందన్నారు. ప్రభుత్వ కొనుగోళ్లలో గవర్నమెంట్ ఇ - మార్కెట్‌ప్లేస్ (జీఈఎం) మార్కెట్ పరిధి విస్తృతమైందని వివరించారు. దాదాపు 35,000 అంకుర, చిన్న వ్యాపార సంస్థలు ఈ పోర్టల్‌లో నమోదయ్యాయనీ.. దాదాపు రూ.50,000 కోట్ల విలువైన 5 లక్షల ఆర్డర్లను ఈ సంస్థలు పొందాయనీ ఆయన తెలిపారు. తమ విజయాల ద్వారా అంకుర సంస్థలు ప్రతి రంగంలోనూ అభివృద్ధికి కొత్త దారులు తెరుస్తున్నాయన్నారు.

మూలధనం లేకపోతే అత్యుత్తమ ఆలోచనలు కూడా మార్కెట్టును చేరలేవని ప్రధానమంత్రి అన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఆవిష్కర్తలకు ఆర్థిక సాయం అందుబాటులో ఉండేలా దృష్టి సారించిందన్నారు. అంకుర సంస్థల కోసం ఫండ్ ఆఫ్ ఫండ్స్ ద్వారా.. ఇప్పటివరకు రూ. 25,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. అలాగే స్టార్టప్ ఇండియా, ఇన్ స్పేస్, నిధి సీడ్ సపోర్ట్ ప్రోగ్రామ్ వంటి పథకాలు అంకుర సంస్థలకు ప్రారంభ పెట్టుబడిని అందిస్తున్నాయని ఆయన తెలిపారు. రుణ సదుపాయాన్ని మెరుగుపరచడం కోసం రుణ భరోసా పథకాన్ని ప్రారంభించామని శ్రీ మోదీ చెప్పారు. దీంతో పూచీకత్తు లేకపోవడమన్నది సృజనకు అవరోధం కాబోదని స్పష్టం చేశారు.

నేటి పరిశోధనే రేపటి మేధో సంపత్తిగా మారుతుందని శ్రీ మోదీ స్పష్టం చేశారు. దీనిని ప్రోత్సహించడానికి రూ. లక్ష కోట్లతో పరిశోధన, అభివృద్ధి, నవకల్పన పథకాన్ని ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. అలాగే ఉజ్వల భవిష్యత్తు ఉన్న రంగాల్లో దీర్ఘకాలిక పెట్టుబడులకు చేయూతనిచ్చేందుకు డీప్ టెక్ ఫండ్ ఆఫ్ ఫండ్స్‌ను కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

భవిష్యత్తు కోసం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్థిక భద్రత, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిలో కీలక పాత్ర పోషించే సరికొత్త రంగాల్లో నూతన ఆలోచనల దిశగా పనిచేయాలని ఆయన కోరారు. కృత్రిమ మేధను ఇందుకు ప్రధాన ఉదాహరణగా పేర్కొన్నారు. కృత్రిమ మేధ విప్లవంలో ముందున్న దేశాలకు ఎక్కువ ప్రయోజనం ఉంటుందనీ.. భారత్‌కు సంబంధించి అంకుర సంస్థలపైనే ఈ బాధ్యత ఉందనీ వ్యాఖ్యానించారు. 2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని శ్రీ మోదీ తెలిపారు. ఇది దేశ యువతకు గొప్ప అవకాశమన్నారు. ఏఐ రంగంలో కంప్యూటింగ్ ఖర్చులు అధికంగా ఉండడం వంటి సవాళ్లను ఆయన అంగీకరించారు. అయితే 'ఇండియా ఏఐ మిషన్' ద్వారా వీటికి పరిష్కారాలు అందిస్తున్నట్టు తెలిపారు. పెద్ద సాంకేతికతను చిన్న అంకుర సంస్థలకు కూడా అందుబాటులోకి తెచ్చేందుకు 38,000కు పైగా జీపీయూలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. తద్వారా భారతీయ సర్వర్లపై, భారతీయ ప్రతిభతో దేశీయ ఏఐ అభివృద్ధి చెందేలా చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఇతర రంగాల్లో కూడా ఇలాంటి ప్రయత్నాలే జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

భారత్ ఆశయం కేవలం భాగస్వామ్యానికి మాత్రమే పరిమితం కాకూడదని, అంతర్జాతీయ నాయకత్వాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. కొత్త ఆలోచనలతో పనిచేయాలని, సమస్యలను పరిష్కరించాలని అంకుర సంస్థలను ఆయన కోరారు. గత దశాబ్దాల్లో డిజిటల్ స్టార్టప్‌లు, సేవా రంగాల్లో భారత్ అద్భుత విజయాలను సాధించిందని తెలిపారు. అయితే నేడు అంకుర సంస్థలు తయారీ రంగంపై దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచ స్థాయి నాణ్యతతో కూడిన కొత్త ఉత్పత్తులు చేయాలని, విశిష్ట సాంకేతిక ఆలోచనలను ఆవిష్కరించాలని.. తద్వారా భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ప్రయత్నంలోనూ అంకుర సంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీ మోదీ భరోసా ఇచ్చారు. నిర్వాహకుల ధైర్యం, ఆత్మవిశ్వాసం, వారి ఆవిష్కరణలే దేశ భవితను రూపుదిద్దుతున్నాయనీ, వాటిపై తనకు అమితమైన విశ్వాసం ఉందనీ ఆయన చెప్పారు. గత పదేళ్లు దేశ సామర్థ్యాన్ని నిరూపించాయని వ్యాఖ్యానిస్తూ.. ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. కొత్త స్టార్టప్ పోకడలు, సాంకేతికతల్లో ప్రపంచాన్ని ముందుండి నడిపించడం రాబోయే దశాబ్ద కాలంలో మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. నవకల్పనలకు ప్రోత్సాహం, వ్యవస్థాపకత్వాన్ని పెంపొందించడం, పెట్టుబడి ఆధారిత వృద్ధిని సాధించే దిశగా.. విప్లవాత్మక మార్పులను లక్ష్యంగా చేసుకున్న జాతీయ కార్యక్రమం 'అంకుర భారత్ (స్టార్టప్ ఇండియా)'ను 2016 జనవరి 16న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. భారత్‌ను ఉద్యోగార్థుల దేశంగా కాకుండా ఉపాధినిచ్చే యాజమాన్యాలకు నెలవుగా మార్చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. గత దశాబ్ద కాలంగా భారత ఆర్థిక, ఆవిష్కరణల వ్యవస్థలో అంకుర భారత్ పథకం మూలస్తంభంగా నిలిచింది. ఇది సంస్థాగత యంత్రాంగాలను బలోపేతం చేయడమే కాకుండా.. స్టార్టప్‌లకు అవసరమైన పెట్టుబడినీ, మార్గనిర్దేశాన్నీ విస్తృతంగా అందేలా చేసింది. అన్ని రంగాల్లో, అన్ని ప్రాంతాల్లో అంకుర సంస్థలు వృద్ధి చెందడానికి, పరిధిని విస్తరించుకోవడానికి అనువైన వాతావరణాన్ని ఇది కల్పించింది.

# రసవత్తరంగా సాగిన రాతి దూలం లాగుడు పోటీలు



అమరావతి, జనవరి 17:మండలం పరిధిలోనే ఉప్పర్లపల్లె గ్రామంలో మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా శనివారం రసవత్తంగా రాతి దూలం లాగుడు పోటీలు జరిగాయి. ఈ పోటీలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్, మాజీ సర్పంచ్ లు బిసి వెంకట స్వామి, శ్రీనివాస్ గౌడు లు ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలాలి స్వామి ఉరుసుకు వచ్చిన భక్తులకు, బంధువులకు వినోదం కలిగించేందుకు రాతిదూ లం పోటీలను గ్రామస్తులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలో విజేతలైన వృషభయజమానులకు మెదటి బహుమతి రూ 50 వేలు రాముల బ్రదర్స్, రెండవ బహుమతి రూ. 40 వేలు షేక్ మౌలాలి బ్రదర్స్,మూడవ బహుమతి రూ. 20 వేలు ఆర్. లక్ష్మి నాయక్ బాట తాండ, నాల్గువ బహుమతి రూ 10 వేలు, ఎలగాని దేవేంద్ర, ఐదవ బహుమతి రూ 5 వేలు, పుల్లా లక్ష్మిదేవమ్మలు బహుమతులు అందజేశారు. అలాగే యాంకర్‌కు రూ. 10 వేలు కె. ఆదినారాయణ, కె. మల్లిఖార్జున లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా ధర్మకర్తలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర్, ఉపసర్పంచ్ రామాంజనేయులు, పోస్టాస్టర్ అప్పా వేణుగోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, వైసిపి నాయకులు సత్యనారాయణ, టిడిపి నాయకులు నీలా ప్రసాదు, నీలా మనోహర్, ఈశ్వరయ్య,అప్పా జగన్మోహన్ వీఆర్ఏలు రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల భూముల పరిరక్షణకు సత్వర చర్యలు..

## -జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్..

నంద్యాల జనవరి 17:రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా లోని దేవాలయాలకు చెందిన భూములు ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆర్డీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో దేవాలయ భూముల పరిరక్షణ అంశంపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, బనగానపల్లె,డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, దేవాదాయ శాఖ అధికారి మోహన్, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత సంబంధిత కార్యనిర్వహణాధికారులపై ఉందన్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో దేవాదాయ శాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని దేవాలయాల పేర్లు సక్రమంగా నమోదు చేయించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా దేవాలయ భూములు అక్రమ ఆక్రమణకు గురైనట్లయితే వెంటనే వాటిని గుర్తించి, తదుపరి సమావేశంలో చర్చించి ఆక్రమణదారులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల పేర్లను ఆన్లైన్‌లో మ్యూటేషన్ చేయించే విధంగా సంబంధిత మండల తహశీల్దార్లకు సూచనలు జారీ చేయాలని ఆర్డీఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# ఖమ్మంలో అభివృద్ధి జోరు.. 18న కీలక ప్రాజెక్టుల ప్రారంభం

ఖమ్మం, జనవరి 17:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన వివరాలను మీడియాకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం మద్దులపల్లిలో పర్య టించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు మంత్రి పొంగులేటి. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. అదే రోజున పాలేరు నియోజకవర్గంలోనూ పర్యటిస్తారని మంత్రి పేర్కొన్నారు.

### రూ.362 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం..

మద్దులపల్లిలో జేఎన్టీయూ ఫౌండేషన్, నర్సింగ్ కాలేజ్, మున్నేరు - పాలేరు లింక్ కెనాల్, కూసుమంచిలో 100 పడకల ఆస్పత్రి, మార్కెట్ యార్డ్ ప్రారంభం సహా ఎన్నో కార్యక్రమాలను సీఎం ప్రారంభిస్తారని పొంగులేటి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రితో పాటు అదే సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొంటారని తెలిపారు. మొత్తం రూ.362 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పొంగులేటి వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నాహాక సమా వేశం కూడా ఇక్కడే జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ ముఖ్య కార్య కర్తలతో సీఎం మాట్లాడతారని మంత్రి అన్నారు.

### నిరంతరం ప్రజల మధ్యనే..

ఎన్నికలప్పుడే తాము ప్రజల్లో తిరగడం లేదని.. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటున్నామని పొంగులేటి స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలా ఎన్నికలప్పుడు బొమ్మ చూపెట్టే ప్రభుత్వం కాదని.. తమ సర్కార్ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసేదని వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ హైదరాబాద్‌లో తప్ప బయట ఎక్కడా కేబినెట్ సమావేశం జరగలేదని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ నెల 18న మొట్టమొదటిసారిగా మేడారంలో కేబినెట్ మీటింగ్ జరగనుందన్నారు. కాకతీయుల నాటి రాతి కట్టడాలను తమ ప్రభుత్వం మేడారంలో ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు.

# ఎస్పీని కలిసిన టీడీపీ అధ్యక్ష ,కార్యదర్శులు



కర్నూలు జనవరి 17: కర్నూలు జిల్లా ఇన్చార్జి ఎస్పీ, డీఐజీ విక్రాంత్ పాటిల్‌ను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ జనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, గుడిసె రామకృష్ణ నాగరాజు కూడా పాల్గొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలను టీడీపీ నేతలు అభినందించారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడంలో పోలీసు యంత్రాంగం మరింత సమర్థంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, ప్రజా సమస్యలపై పోలీసు స్పందన మరింత బలోపేతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తోందని, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సహకారంతోనే శాంతియుత వాతావరణం కొనసాగుతుందని తెలిపారు.

# ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై నగరపాలక సంస్థ కఠిన చర్యలు

**-196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు.**

**-రూ.15 లక్షల వసూళ్ల లక్ష్యం**

కర్నూలు జనవరి 17:కర్నూలు నగరపాలక సంస్థకు రావాల్సిన ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లలో సిబ్బంది వేగం పెంచారు. బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వ్యాపారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు స్పష్టం చేశారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని దుకాణదారులపై చివరి దశ చర్యగా క్లోజర్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే నగరంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతమైన షరాఫ్ బజార్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించని 196 దుకాణాలకు శనివారం క్లోజర్ నోటీసులు అందజేశారు. రూ.15 లక్షల బకాయిలు పెండింగ్స రాఫ్ బజార్ ప్రాంతంలోనే సుమారు రూ.15 లక్షల మేర ట్రేడ్ లైసెన్స్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు నగరపాలక సంస్థ వర్గాలు వెల్లడించాయి.

ఈ బకాయిలు చెల్లించకుండా వ్యాపారాలు కొనసాగించడం వల్ల మున్సిపల్ ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టపరమైన చర్యలు తప్పవు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించడం ప్రతి వ్యాపారి చట్టబద్ధమైన బాధ్యత అని, గడువు దాటినా స్పందించకపోతే దుకాణాల మూసివేత, సీజ్ చర్యలు తప్పవని సిబ్బంది హెచ్చరించారు. ఇప్పటికే పలువురు వ్యాపారులకు చివరి అవకాశం కల్పించినప్పటికీ స్పందన లేకపోవడంతోనే క్లోజర్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

వసూళ్ల పెంపుపై ప్రత్యేక దృష్టి నగరపాలక సంస్థ ఆదాయ వనరులను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ వంటి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు పేర్కొన్నారు. మిగిలిన వ్యాపారులు స్వచ్ఛందంగా బకాయిలు చెల్లించి, ఇబ్బందులు ఎదుర్కోకుండా సహకరించాలని కోరారు. వ్యాపార వర్గాల్లో చర్చ క్లోజర్ నోటీసుల జారీతో షరాఫ్ బజార్ వ్యాపార వర్గాల్లో చర్చ మొదలైంది. కొందరు వ్యాపారులు బకాయిల చెల్లింపుకు ముందుకు రాగా, మరికొందరు గడువు పెంచాలని కోరుతున్నట్లు సమాచారం. అయితే, నిబంధనల ప్రకారం మాత్రమే చర్యలు కొనసాగుతాయని అధికారులు తేల్చి చెప్పారు.

# పురపోరు.. రిజర్వేషన్లు ఖరారు

**-మునిసిపాలిటీలలో2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషన్లు**

**- బిసిలకు బిసి డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు ఖరారు**

హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మున్సిపల్ ఎన్నికల నిర్వహణను ప్రభుత్వం మరింత వే గవంతం చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ టికె శ్రీదేవి రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా 10 కార్పొరేషన్‌లు, 121 మున్సిపాలిటీలు ఉన్నాయి. మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన కేటాయించగా, బిసిలకు బిసి డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు ఖరారు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లలో గ్రేటర్ హైదరాబాద్‌తో సహా కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, నిజామా బాద్, కరీంనగర్, రామగుండం, మంచిర్యా ల, నల్గొండ, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్లున్నాయి. వీటికి 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషన్‌లు ఖరారు చేయగా, బిసిలకు మాత్రం బిసి డెడికేటెడ్ కమిషన్ అందజేసిన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారయ్యాయి. వీటిలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరే న్‌లో 300 వార్డులుండగా, ఇందులో ఎస్టిలకు 5 రిజర్వు చేయగా, 3 జనరల్, రెండు మహిళలకు కేటాయించారు.ఎస్టిలకు 23 రిజర్వు చేయగా ఇందులో 12 జనరల్, 11 మహిళలకు కేటాయించారు. బిసిలకు 122 రిజర్వు చేయగా, ఇందులో 61 జనరల్, 61 మహిళలకు కేటాయించారు. అలాగే, కొత్తగూడెం కార్పొరేషన్‌లో 60 వార్డులుండగా ఎస్టిలకు 11, ఎస్సిలకు 12, బిసిలకు 7 రిజర్వ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ 60 వార్డులుండగా ఎస్టిలకు 3, ఎస్సిలకు 7, బిసిలకు 20 స్థానాలు రిజర్వు చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేష న్‌లో 66 వార్డులుం గా ఎస్టి లకు 2, ఎస్సిలకు 11, బిసిల కు 20 స్థానాలు రిజర్వు చేశారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో 60 వార్డులుండగా, ఎస్టిలకు 1, ఎస్సిల 5, బిసిలకు 24 కేటాయించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో 66 వార్డులుండగా ఎస్టిలకు 1, ఎస్సిలకు 7. బిసిలకు 25 కేటాయించారు. రామ ఒడం కార్పొరేషన్‌లో 60 వార్డులుండగా ఒకటి ఎస్టిలకు, 13 ఎస్సిలకు, 16 బిసిలకు కేటాయించారు. మంచిర్యాల కార్పొరేషన్‌లో 60 వార్డు ఒడగా, ఎస్టిలకు 1, ఎస్సిలకు 9, బిసిలకు 20 కేటాయించారు. నల్గొండ కార్పొరేషన్‌లో 48 వార్డులుండగా ఎస్టిలకు 1, ఎస్సిలకు 9, 20 బిసిలకు కేటాయించారు. మహబూబ్‌నగర్‌లో 60 వార్డులుండగా ఎస్టిలకు 1, ఎస్సిలకు 3, 26 బిసిలకు కేటాయించారు. సామాజిక వర్గాల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను మళ్లీ ప్రత్యేకంగా కొన్నింటిని మహిళలకు రిజర్వు చేశారు. 121 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్ల సంఖ్య ఖరారు చేసింది. వీటిలో జనరల్ 30, జనరల్ మహిళ 31, ఎస్టి జనరల్ 3, ఎస్టి మహిళ 2, ఎస్సి జనరల్ 9, ఎస్సి మహిళ 8, బిసి జనరల్ 19, బిసి మహిళ 19 స్థానాలను కేటాయించారు. మున్సిపాలిటీల వారీగా ఏ వార్డు ఎవరికి అన్నదానిపై ఈ నెల 17న రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

# శరవేగంగా సిక్కోలు అభివృద్ధి

**-పోర్ట్, రైల్వే, విమానాశ్రయ నిర్మాణంతో పరుగులు**

**-కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



శ్రీకాకుళం, జనవరి 17: రవాణా మార్గాలు పెంచడం ద్వారానే శ్రీకాకుళం మరింతగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ రోజు శ్రీకాకుళం జిల్లాలోని తిలారు రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపూర్ విశాఖ బ్రహ్మపూర్ (18525/18526) ఎక్స్‌ప్రెస్ నూతన హాల్టును మంత్రి అచ్చెన్నాయుడు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, రైల్వే అధికారులతో కలసి రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో అతిథులతో కలసి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం పార్లమె ంట్ పరిధిలో రైల్వే విషయంలో అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న రామ్మోహన్ నాయుడును మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. ఇదే సందర్భంలో భవిష్యత్ అవసరాలను తీర్చే దిశగా నూతన ప్రాజెక్టులను తీసుకురావాలని కోరారు.

రైల్వేలు ఎంతగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అండర్ పాస్‌ల విషయంలో స్థానిక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని, వర్షాలు వస్తున్న సమయంలో ఈ ఇబ్బందులు రెట్టింపు స్థాయిలో ఉంటున్నాయని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా రైల్వే అధికారులు చొరవ చూపాలని కోరారు. శ్రీకాకుళం లో రైల్వే అభివృద్ధి కోసం ఆనాడు ఎర్రంనాయుడు విశేష కృషి చేశారని, అనేక నూతన సర్వీసుల ప్రారంభం, హాల్టుల కేటాయింపు జరిగాయని గుర్తు చేశారు. అదే పంథాను కొనసాగిస్తున్న రామ్మోహన్ నాయుడు.. ఇప్పటికే అనేక నూతన సర్వీసులను, హాల్టులను ఇటీవల కాలంలో ఏర్పాటు చేయించారని అన్నారు. కోటబొమ్మాళి, హరిశ్చంద్రపురం, తిలారు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో సమీప భవిష్యత్‌లో రెండు మూడైనా సర్వీసులు ఆగేలా చొరవ చూపాలని రామ్మోహన్ నాయుడును కోరారు.

ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, తిలారులో పరిసర ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతం అయ్యేలా మరో సర్వీసును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైల్వే అంటేనే మొదట గుర్తుకు వచ్చే పేరు కింజరాపు ఎర్రంనాయుడు అని అన్నారు. దూసి మొదలుకొని, ఇచ్ఛాపురం వరకూ ప్రతీ స్టేషన్‌లో ఆయన అభివృద్ధి మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, పట్టుబట్టి అభివృద్ధి చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు తాను కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. తిలారులో ఇప్పటికే నూతన భవనం, ప్లాట్ ఫాం హైట్, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు, నూతన హాల్టుల కేటాయింపు.. ఇలా వరుసపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.

తిలారు రైల్వే స్టేషన్‌ను మరింత అందంగా తయారు చేస్తామని, అప్రోచ్ రోడ్, అదనపు షాపులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

తిలారుతో పాటు హరిశ్చంద్రపురం స్టేషన్‌ను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇప్పటికే రైల్వే అధికారులకు ఈ స్టేషన్ పరిస్థితులు వివరించామని, ఉత్తరాంధ్రలోనే జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ హరిశ్చంద్రపురంను అభివృద్ధి చేస్తే.. పరిసర ప్రాంతాలన్నీ కూడా అభివృద్ధి చెందుతాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఇప్పటికే స్టేషన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులను కేటాయింపు చేశామని, కొత్త హాల్టుల మంజూరు కోసం కూడా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు గుర్తు చేశారు.

అండర్ పాస్ ల సమస్య దేశ వ్యాప్తంగా ఒకే విధంగా ఉందని, రైల్వే మంత్రిత్వ శాఖ దృష్టిలో సమస్య ఉందని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ఆశపడి వేసుకున్న అండర్ పాసులు.. వర్షాకాలంలో స్థానిక ప్రజలకు ఇబ్బందులను రెట్టింపు చేస్తున్న విషయాన్ని పదే పదే పార్లమెంట్‌లో గుర్తు చేసినట్టు స్పష్ట చేశారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

కోటబొమ్మాలి రైల్వే స్టేషన్‌లో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌ను కూడా హాల్టును మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువ అదనపు స్టాపులను మంజూరు చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళం అభివృధికి, తాను, బాబాయ్ అచ్చెన్నాయుడు కట్టుబడి ఉన్నామని తెలిపిన రామ్మోహన్ నాయుడు అనేక కీలక ప్రాజెక్టులు సమీప భవిష్యత్ లో అందుబాటులోకి రానున్నాయని అన్నారు.

మూలపేట పోర్టు ద్వారా సిక్కోలు అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని, తన శాఖ తరపున శ్రీకాకుళం జిల్లాలో ఓ విమానాశ్రయం నిర్మాణం వైపు కూడా వేగంగా అడుగులు వేస్తున్నామని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. పోర్టు, హైవే, ఎయిర్‌పోర్ట్ ఇవన్నీ మన జిల్లాలో ఏర్పాటు చేసుకుంటే.. వలసల ప్రాంతం అన్న పేరును చేరుపుకుని.. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి, దేశంలో వివిధ రాష్ట్రాల నుండి, విదేశాల నుండి సైతం మన జిల్లాకు వలస వచ్చేందుకు ఆమోదయోగ్యంగా సిక్కోలును అభివృద్ధి చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల సహకారంతో ఈ లక్ష్యాన్ని సుసాధ్యం చేస్తామని తెలిపారు.

అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తున్న శ్రీకాకుళం కోసం అహర్నిశలు తాను, బాబాయ్ అచ్చెన్నాయుడులు కృషి చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రిగా.. చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో కీలక వ్యక్తిగా.. రాష్ట్రంలో సుపరిపాలన ప్రజలకు అందే వ్యక్తుల్లో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యక్తి కింజరాపు అచ్చెన్నాయుడు అని రామ్మోహన్ నాయుడు కితాబిచ్చారు. గతంలో ఎప్పుడూ లేదని, ధాన్యం కొనుగోళ్ళు జరిగిన నాలుగు గంటల్లో చెల్లింపు జరగడం.. ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అచ్చెన్నాయుడుకు, ఆయన పనితీరుకు అందరూ అభినందనలు తెలిపాలని అన్నారు. యువత అంటే.. ప్రధాని మోదీకి అమితమైన అభిమానం అని.. ఆ కారణం చేతనే కేంద్ర మంత్రిగా నాకు అవకాశం దక్కిందని గుర్తు చేశారు. కేంద్రంలో అతి చిన్న వయస్సులో మంత్రి వర్గంలో చేరే అవకాశం శ్రీకాకుళం ప్రజల సహకారంతో నాకు దక్కిందని.. మోదీ సహకారంతో దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నామని స్పష్టం చేశారు.

తిలారు రైల్వే స్టేషన్ లో నూతన హాల్టు ప్రారంభోత్సవంలో కూటమి శ్రేణులతో కలసి కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం స్టేషన్ అభివృద్ధికి సంబంధించి స్థానికుల నుండి వినతులను స్వీకరించారు. స్టేషన్ పరిసరాలను రైల్వే అధికారులతో కలసి పరిశీలించి అభివృద్ధికి పలు సూచనలు చేశారు.

# శక్తిమంతమైన భారత అంకురావరణ వ్యవస్థను ప్రముఖంగా వివరించే వ్యాసాన్ని ప్రజలతో పంచుకున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 17: దేశంలోని శక్తిమంతమైన అంకురావరణ వ్యవస్థ గురించి ప్రముఖంగా వివరిస్తూ, సార్వజనీన వ్యవస్థలో సృజనకర్తల ఎదుగుదలతోపాటు వికసిత భారత్ లక్ష్యసాధన దిశగా అపార అవకాశాల అన్వేషణకు తోడ్పడే ఒక కథనాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ యువతతో పంచుకున్నారు.

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్ పోస్టుపై స్పందిస్తూ పంపిన సందేశంలో:

"ఒకనాడు దేనికోసమైతే యువత అన్వేషిస్తూ వచ్చారో నేటి భారత్‌లో తమ ఆకాంక్షల సాకారంపై విశ్వాసంతో దాన్ని వారే సృష్టిస్తున్నారు! ఈ కథనంలో కేంద్రమంత్రి శ్రీ పీయూష్‌గోయల్ ఏఖతిఎబీబష్ట్రఉనీఎజీశ్రీ దేశంలోని శక్తిమంతమైన అంకురావరణ వ్యవస్థ గురించి విశదీకరించారు. సార్వజనీన వ్యవస్థలో సృజనకర్తల ఎదుగుదలకు, వికసిత భారత్ దిశగా అపార అవకాశాల అన్వేషణకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది...ఈ కథనాన్ని తప్పక చదవండి!" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# నేడు పశ్చిమ బెంగాల్‌లో పర్యటించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 17:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ నెల 17-18 తేదీల్లో పశ్చిమ బెంగాల్‌లో పర్యటించనున్నారు.

జనవరి 17వ తేదీన మధ్యాహ్నం సుమారు 12:45 గంటలకు మాల్డాను సందర్శించి, మాల్డా టౌన్ రైల్వే స్టేషన్‌లో హౌరా-గౌహతి (కామాఖ్య) మధ్య నడిచే దేశీయ తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సుమారు 1:45 గంటలకు ప్రధానమంత్రి మాల్డాలో జరిగే బహిరంగ కార్యక్రమంలో రూ. 3,250 కోట్లకు పైగా విలువైన పలు రైలు, రహదారి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను దేశానికి అంకితం చేసి, పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు.

ఈ నెల 18వ తేదీన మధ్యాహ్నం సుమారు 3 గంటలకు ప్రధానమంత్రి హుగ్లీ జిల్లాలోని సింగూర్‌లో సుమారు రూ. 830 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.

ప్రధానమంత్రి మాల్డాను సందర్శించి... పశ్చిమ బెంగాల్, ఈశాన్య ప్రాంత కనెక్టివిటీని బలోపేతం చేయడం, అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం ఉద్దేశించిన రూ. 3,250 కోట్ల విలువైన పలు రైలు, రహదారి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను దేశానికి అంకితం చేస్తారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.

ప్రధానమంత్రి మాల్డా టౌన్ రైల్వే స్టేషన్‌ను సందర్శిస్తారు. అక్కడ నుంచి హౌరా-గౌహతి (కామాఖ్య) మధ్య భారత తొలి వందే భారత్ స్లీపర్ రైలును వర్చువల్‌గా ప్రారంభిస్తారు. ఆధునిక భారత్‌లో పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చడానికి అభివృద్ధి చేసిన పూర్తి స్థాయి ఎయిర్ కండిషన్ కలిగిన వందే భారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు చౌకలోనే విమాన ప్రయాణం లాంటి అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇది సుదూర ప్రయాణాలను వేగంగా, సురక్షితంగా, మరింత సౌకర్యవంతంగా చేస్తుంది. హౌరా-గౌహతి (కామాఖ్య) మార్గంలో ప్రయాణ సమయాన్ని దాదాపు 2.5 గంటలు గణనీయంగా తగ్గించడం ద్వారా ఈ రైలు ఆధ్యాత్మిక పర్యటనలు, పర్యాటక రంగాలకు కొత్త ఊపునిస్తుంది.

పశ్చిమ బెంగాల్‌లో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. వీటిలో బలూర్‌ఘాట్-హిలి మధ్య కొత్త రైలు మార్గం, న్యూ జల్‌పాయ్‌గురిలో అత్యాధునిక సరుకు రవాణా నిర్వహణ సౌకర్యాలు, సిలిగురి లోకో షెడ్ ఆధునీకరణ, జల్‌పాయ్‌గురి జిల్లాలో వందే భారత్ రైలు నిర్వహణ సౌకర్యాల ఆధునీకరణలు భాగంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ప్రయాణికుల, సరుకు రవాణా కార్యకలాపాలను బలోపేతం చేయడంతో పాటు ఉత్తర బెంగాల్‌లో సరుకు రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలనూ సృష్టిస్తాయి.

న్యూ కూచ్‌బెహార్- బామన్‌హాట్, న్యూ కూచ్‌బెహార్- బాక్సిర్‌హాట్ మధ్య రైలు మార్గాల విద్యుదీకరణను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. దీనివల్ల వేగవంతమైన, పరిశుభ్రమైన, మరింత ఇంధన సామర్థ్యం గల రైలు కార్యకలాపాలు అందుబాటులోకి వస్తాయి.

4 కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. న్యూ జల్పైగురి- నాగర్‌కోయిల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్... న్యూ జల్పైగురి-తిరుచిరాపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్... అలీపుర్ దువార్-ఎస్ఎంవీటీ బెంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్... అలీపుర్‌దువార్ - ముంబయి (పన్వేల్) అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దీనిలో భాగంగా ఉన్నాయి. ఇది చౌకలోనే నమ్మదగిన సుదూర ప్రాంత రైలు కనెక్టివిటీని పెంచుతుంది. ఈ సేవలు సాధారణ పౌరులు, విద్యార్థులు, వలస కార్మికులు, వ్యాపారుల రవాణా అవసరాలకు మద్దతునిస్తాయి. అదే సమయంలో అంతర్-రాష్ట్ర ఆర్థిక, సామాజిక సంబంధాలనూ బలోపే తం చేస్తాయి.

ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో కూడిన రెండు కొత్త రైలు సర్వీసులు రాధికాపూర్ - ఎస్ఎంవీటీ బెంగళూరు ఎక్స్‌ప్రెస్, బలూర్‌ఘాట్ - ఎస్ఎంవీటీ బెంగళూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లనూ ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ రైళ్లు ఈ ప్రాంత యువతకు, విద్యార్థులకు, ఐటీ నిపుణులకు బెంగళూరు వంటి ప్రధాన ఐటీ, ఉపాధి కేంద్ర నగరాలకు ప్రత్యక్ష, సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయి.

జాతీయ రహదారి-31డిలోని ధూప్‌గురి-ఫలకాటా విభాగాన్ని పునరుద్ధరించి, నాలుగు వరుసలుగా విస్తరించే కీలక రహదారి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థా పన చేస్తారు. ఈ ప్రాజెక్టు ఉత్తర బెంగాల్‌లో ప్రాంతీయ రహదారి అనుసంధానాన్ని మెరుగు పరచడంతో పాటు ప్రయాణికుల, సరుకు రవాణానూ సులభతరం చేస్తుంది.

ఈ ప్రాజెక్టులు ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో, మెరుగైన కనెక్టివిటీని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. తూర్పు, ఈశాన్య ప్రా ంతాలను దేశాభివృద్ధికి కీలక చో ద కాలుగా బలోపేతం చేస్తాయి.

హుగ్లీలోని సింగూర్‌లో రూ. 830 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.బాలాగఢ్‌లో అంతర్గత జలరవాణా (ఐడబ్ల్యూటీ) టెర్మినల్, రహదారి పైవంతెనతో విస్తరించిన పోర్ట్ గేట్ వ్యవస్థకూ ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

సుమారు 900 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న బాలాగఢ్‌ను... సంవత్సరానికి సుమారు 2.7 మిలియన్ టన్నుల (ఎంపీటీఏ) సామర్థ్యంతో ఒక ఆధునిక కార్గో హ్యాండ్లింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తున్నారు. కంటైనర్ల ద్వారా రవాణా చేసే సరుకుల కోసం ఒకటి, పొడిగా ఉండే భారీ సరుకుల కోసం మరొకటి చొప్పున... రెండు ప్రత్యేక కార్గో హ్యాండ్లింగ్ జెట్టీల నిర్మాణం కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా ఉంది.

రద్దీగా ఉండే పట్టణ కారిడార్ల నుంచి భారీ సరుకు రవాణాను మళ్లించడం ద్వారా సరుకు తరలింపు సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరచడం బాలాగఢ్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఇది రహదారి భద్రతను మెరుగుపరుస్తుంది. కోల్‌కతా నగరంలో వాహన రద్దీని, కాలుష్యాన్ని తగ్గిస్తుంది. నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. మెరుగైన మల్టీమోడల్ కనెక్టివిటీ, సరుకు రవాణా సామర్థ్యంతో ప్రాంతీయ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ ఉత్పత్తిదారులకు సరసమైన ఖర్చుతో మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తుంది. ఈ ప్రాజెక్ట్ గణనీయమైన ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని సృష్టిస్తుంది. సరుకు రవాణా, టెర్మినల్ కార్యకలాపాలు... రవాణా సేవలు... నిర్వహణ, అనుబంధ కార్యకలాపాల్లో ఉద్యోగాల కల్పన ద్వారా స్థానిక సమాజాలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.కోల్‌కతాలో అత్యాధునిక ఎలక్ట్రిక్ కాటమరాన్‌ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ దేశీయ జల రవాణా కోసం దేశీయంగా నిర్మించిన 6 ఎలక్ట్రిక్ కాటమరాన్‌లలో ఇది ఒకటి. అధునాతన ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్‌లు, లిథియం-టైటనేట్ బ్యాటరీ టెక్నాలజీతో కూడిన 50 మంది ప్రయాణికుల సామర్థ్యం గల హైబ్రిడ్ ఎలక్ట్రిక్ అల్యూమినియం కాటమరాన్... పూర్తి ఎలక్ట్రిక్ జీరో-ఎమిషన్ మోడ్‌లోనూ, మరింత మన్నిక కోసం హైబ్రిడ్ మోడ్‌లోనూ పనిచేయగలదు. ఈ నౌక హుగ్లీ నది వెంబడి పట్టణ నదీ రవాణా, పర్యావరణ సంబంధిత-పర్యాటకం, మారుమూల ప్రాంతాల ప్రయాణికుల కనెక్టివిటీకి మద్దతునిస్తుంది.

జయరాంబతి- బరోగోపినాథ్‌పూర్-మాయనాపూర్ కొత్త రైలు మార్గాన్నీ ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ మార్గం తార్కేశ్వర్?బిష్ణుపూర్ కొత్త రైలు మార్గం ప్రాజెక్టులో ఒక ముఖ్యమైన భాగం. కొత్త రైలు మార్గంతో పాటు మాయనా పూర్- జయరాంబతి మధ్య బరోగోపినాథ్‌పూర్‌లో హాల్ట్‌తో కూడిన కొత్త రైలు సర్వీస్‌నూ ప్రారంభిస్తారు. ఇది బాంకురా జిల్లా నివాసితులకు ప్రత్యక్ష రైలు అనుసంధానాన్ని అందిస్తుంది. తద్వారా రోజువారీ ప్రయాణికులకు, విద్యార్థులకు, యాత్రికులకు ప్రయాణాన్ని మరింత సరసమైనదిగా, సౌకర్యవంతంగా మారుస్తుంది.


మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. వాటిలో కోల్‌కతా (హౌరా) - ఆనంద్ విహార్ టెర్మినల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్... కోల్‌కతా (సీల్దా) - బనారస్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్... కోల్‌కతా (సంత్రాగచ్చి) - తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి.

# ఫిబ్రవరి చివరికి సివిల్ పనులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు జనవరి 17:ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపీఈడబ్ల్యూఐడీసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనులు ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపిఎంఎస్ఐడీసీ, ఏపీఈడబ్ల్యూఐడీసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (యమ్ఏ ఒ యుడీ) వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనుల పురోగతి, క్వాలిటీ కంట్రోల్ అంశాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధులు ఏవీ వృథా చేయకుండా, ఫిబ్రవరి చివరి నాటికి మొత్తం నిధులను ఖర్చు చేసి ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపిఈడబ్ల్యూఐడీసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (యమ్ఏ ఒ యుడీ) వంటి వివిధ శాఖలు చేపడుతున్న సివిల్ పనులు నాణ్యతతో ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులలో కచ్చితంగా నాణ్యతను పాటించాలని, క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు తెలిపారు. అదే విధంగా బిల్లులు ఆన్లైన్ లో అప్లోడ్ చేయించే ప్రక్రియ కూడా ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు.



ఈ సమావేశంలో క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ధనిబాబు, భాస్కర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్ లు..వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ రాజ్ ఎస్ఈ వేణుగోపాల్ , ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, ఏపిఎంఎస్ఐడిసి ఈఈ చిరంజీవులు, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కడప, శివసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం

**-రెడ్ బుక్ పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం**
**-అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకుల నిరసన**

బాపట్ల జనవరి 17:రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలకు



వ్యతిరేకంగా బాపట్ల వైసీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. శనివారం వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల వైసీపీ సమన్వయకర్త కోన రఘుపతి దిశా నిర్దేశంతో బాపట్ల జిల్లా ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్త మందా సాల్మన్ మృతి పట్ల బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా బాపట్ల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు మాట్లాడుతూ.. విన్నెల్లి గ్రామంలో మందా సాల్మన్ హత్యపై చంద్రబాబును తీవ్రంగా ప్రశ్నించారు. రాజకీయ హింస వలసలు పోలీసులతో పాటు రాష్ట్రంలో భయాన్ని పెంచాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను గాలికి వదిలేసి రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని రాజకీయ కక్షలతో ఎంతమంది ప్రాణాలు బలి తీసుకుంటారని కాగిత సుధీర్ బాబు సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు.

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో జరిగిన వైసీపీ దళిత కార్యకర్త మందా సాల్మన్ హత్య ఘటనపై ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న భార్యను పరామర్శించడానికి సంతూర్ కి వచ్చిన ఒక పేదవాడిని ఇనుపరాడ్లతో దారుణంగా కొట్టి చంపడం అమానుషమని ఆవేదన వల్లబుచ్చారు.

పైగా బాధితుడు పైన తప్పుడు కేసులు బనాయించడం కూటమి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మంది పడ్డారు. పౌరుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన సీఎం స్వయంగా కక్ష సాధింపు చర్యలను ప్రోత్సహిస్తూ హంతకులకు వెన్నుదన్నుగా నిలవడం దుర్మార్గమని అసలు పాలించడానికి చంద్రబాబు అనర్హులేనా అని నిలదీశారు. వైయస్సార్సీపి ఎస్సి, బిసి మైనార్టీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరువళ్లువర్ దినం సందర్భంగా తిరువళ్లువర్‌కు నివాళులు అర్పించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 17:తిరువళ్లువర్ దినం సందర్భంగా, ఆ బహుముఖ జ్ఞ?నికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. కాలదోషం పట్టని తిరువళ్లువర్ రచనలు, ఆయన ఆదర్శాలు తర తరాలుగా అసంఖ్యాక ప్రజలకు స్ఫూర్తిని అందిస్తున్నాయి.

సద్భావన, కరుణ నిండిన సమాజాన్ని ఆవిష్కరించాలని తిరువళ్లువర్ భావించారు.. ఈ విలువలు ఈనాటికీ సందర్భశుద్ధి కలిగినవే అని శ్రీ మోదీ అన్నారు. జ్ఞ?నం, ఐకమత్యాల ప్రతీక తిరువళ్లువర్.. తమిళ సంస్కృతిలో సర్వోత్తమ పార్శ్వాలకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారని ప్రధాని ఉద్ఘాటించారు.

కవి, సాధువు తిరువళ్లువర్ బోధనల సారాన్ని గ్రహించాల్సిందిగా పౌరులకు ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శ్రీ మోదీ వేర్వేరు సందేశాలను పొందుపరుస్తూ -

"ఈ రోజు, తిరువళ్లువర్ దినం.. బహుముఖ ప్రతిభాసంపన్నుడు తిరువళ్లువర్‌కు నేను నమస్కరిస్తున్నాను. ఆయన రచనలతో, భావాలతో అనేక మంది ఇప్పటికీ స్ఫూర్తిని పొందుతున్నారు. సమాజాన్ని ఐకమత్యం కలిగిఉండేదిగా, కరుణతో నిండి ఉండేదిగా తీర్చిదిద్దుకోవాలని ఆయన నమ్మారు. తమిళ సంస్కృతిలోని సర్వోత్తమ పార్శ్వాలకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహనీయుడు తిరువళ్లువర్‌కు ఉన్న విశిష్ట వివేక సారంతో పొంగిపొరలే తిరుక్కురళ్‌ను చదవాల్సిందిగా మీ అందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను".

# ఏప్రిల్ నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ: కేంద్ర ఎన్నికల సంఘం

న్యూ డిల్లీ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలుగు రాష్ట్రాలు ఎపి, తెలంగాణల్లో ఏప్రిల్ నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మొదలు పెట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసిఐ) అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ఎస్ఐఆర్ ప్రారంభించి, మే నెల మూడవ వా రానికి ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ తొలి దశను బిహార్ లో పూర్తి చేయగా ప్రస్తుతం రెండో దశలో దేశంలోని 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగిస్తోంది. రెండవ దశలో గుజరాత్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ వంటి పలు రాష్ట్రాల్లో కొ నసాగుతున్న ఎన్ఐఆర్ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఎపి, తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రా ల్లో మూడవ దశ ఎస్ఐఆర్ ప్రక్రియను చేపడతామని అధికారులు వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్న విషయం తెలిసిందే.

# పండుగలు...పూర్వీకులు మనకు ఇచ్చిన కానుకలు

**-టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**
**-సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న జగ్గారెడ్డి, నిర్మల**
**- పతంగులు ఎగరవేస్తూ, చిన్ననాటి మిత్రులతో కలిసి డ్యాన్స్ చేసిన జగ్గారెడ్డి, నిర్మల**



సంగా రెడ్డి జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో జగ్గారెడ్డి ఆధ్వర్యం లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగ సందర్భంగా తన చిన్ననాటి మిత్రులతో కలిసి పతంగులు ఎగరవేశారు. అనంతరం పాత పాటలకు స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. ఉదయం 12 గంటలకు మొదలుకుని సాయంత్రం 5 గంటల వరకు ఈ సంబరాలు కొనసాగాయి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మనకు పూర్వీకులు ఇచ్చిన కానుకలని, కష్టాలను, బాధలను మర్చిపోయి పండుగ రోజు అందరూ కుటుంబాలతో సంతోషంగా గడుపుతారన్నారు. సంక్రాంతి పండుగ ను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, నాయకులు కూన సంతోష్, కిరణ్, రామ్ మందిర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ విభజన హృదయవిదారకరమైంది..

**-దాని గురించి పిల్లలకు చెప్పాలి: సుధా మూర్తి**

జైపూర్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశ విభజన హృదయవిదారకరమైందని, దాని గురించి పిల్లలకు చెప్పాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ రిపీట్ కావొద్దు అని సుధా మూర్తి అన్నారు. ద మ్యాజిక్ ఆఫ్ ద లాస్ట్ ఇయర్ రింగ్స్ పుస్తకాన్ని ఆమె తాజాగా రాశారు. ఆ బుక్‌లో దేశ విభజన గురించి ఆమె లోతుగా విశ్లేషించారు. జైపూర్‌లో జరుగుతున్న సాహిత్య సంబరాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ కుమార్తె, సుధా మూర్తి మనువరాలు అయిన అనౌష్కా సునాక్ ఆ బుక్‌లో ప్రధాన క్యారెక్టర్.అయితే చరిత్ర తెలియని వ్యక్తులు ఓ గీతగీసి అందరి తలరాతలను మార్చినట్లు సుధామూర్తి తన కొత్త బుక్‌లో పేర్కొన్నారు. మీకు చరిత్ర తెలియకుంటే, అప్పుడు మీకు భవిష్యత్తు అర్థం కాదు అని, దేశవిభజన గురించి ఆలోచిస్తే, పిల్లలకు దీని గురించి చెప్పాలనిపించిందని, తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలని, మళ్లీ ఇలాంటివి రిపీట్ కావొద్దు అన్నారు.

# అత్త మామలను ఇంటి నుండి బయటకు గెంటివేసిన కోడలు

**-సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వెల్దుర్తి పోలీసులు**
**-బాధితురాలు జయమ్మ సమస్య పరిష్కారించాలి**
**-ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక డిమాండ్**

కర్నూల్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అత్తమామలను, తోడికోడలును ఇంటి నుండి బయటకు గెంటి వేసి అత్త పై దౌర్జన్యం చేస్తున్న కోడలు తీరుపై చర్యలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేసింది వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండలం రామళ్ళ కోట గ్రామంలో నివాసం వుంటు న్న జయమ్మ వెంకటేశ్వర్లు దంప తులకు ముగ్గురు కుమారులు ఒక కూతురు సంతానం. జయమ్మ తన మూడవ కుమారుడు కుమార స్వామికి ప్యాపిలి మండలం వెంకటాంపల్లె కు చెందిన నాగ తిమ్మయ్య మంగమ్మ దంపతుల కూతురు సుమలత తో 16.3. 2024 తేదీన పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. వివాహం అయిన పది రోజులకే కుమారస్వామి తన భార్య సుమలత కోరిక మేరకు తల్లిదండ్రుల ఇంట్లోనే మిద్దె మీద పోర్షన్ లో వేరు కాపురం పెట్టాడు. అయినా కూడా కొత్త దంపతుల మధ్య అన్యోన్యత లేక గొడవలు జరుగుతూ వుండేవి. పెళ్లి జరిగిన నెలకే వారి మధ్య గొడవలు మొదలయ్యాయి.ఆరు నెలలకే పంచాయితీ జరిగినది.2024 డిసెంబర్ నెలలో సుమలత భర్తతో గొడవపడి ఇక కలిసి కాపురం చేయనని తండ్రిని పిలిపించుకుని తన పుట్టింటికి వెళ్ళిపోయింది. దాదాపు పది నెలల తర్వాత వెల్దుర్తి పోలీసు స్టేషనులో సుమలతనే ఫిర్యాదు చేయగా పోలీసు వారు కౌన్సెలింగ్ చేస్తుండగా మధ్యలోనే సుమలత వెల్దుర్తి మహిళా సంఘం నాయకులతో కలిసి రామళ్ళకోట గ్రామానికి వెళ్ళి ఇంటి తాళాలు పగులగొట్టి దౌర్జన్యంగా ఇంట్లోకి ప్రవేశించినది. ఒకవైపు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తుండగా మహిళలను తీసుకెళ్ళి ఊర్లో అల్లరి చేసి దౌర్జన్యంగా ఇంటి తాళాలు పగులగొట్టి మర్యాద తీసిన సుమలతతో నేను ఇక కాపురం చేయను అంటూ కుమారస్వామి తేల్చి చెప్పాడు. ఆ రోజు నుండి కుమారస్వామి ఇంటికి వెళ్ళడం లేదు. పెద్దలను కాదని వేరు కాపురం పెట్టుకుని గొడవలు పడిన భార్యాభర్తలకు ఏమీ చెప్పలేక సుమలత అత్త జయమ్మ, జయమ్మ భర్త వెంకటేశ్వర్లు మౌనంగా వున్నారు. నా భర్త ఇంటికి వచ్చి కాపురం చేయకపోతే మీ అంతు చూస్తానని, మీరు ఎలా ప్రశాంతంగా కాపురం చేస్తారో చూస్తాను అని, మీ కాళ్ళు చేతులు విరగ్గొట్టి మిమ్మల్ని చంపుతాను, వాడిని మాత్రం వదిలిపెట్టను అంటూ సుమలత తన అత్తమామలను బూతులు తిట్టి వాళ్ళను ఇంట్లో నుండి బయటకు గెంటి వేసినది. కింద పోర్షన్ లో రెండవ కుమారుడు కోడలు కాపురం వుంటే వారిని కూడా భయ భ్రాంతులకు గురి చేసి ఇంట్లో నుండి బయటకు గెంటి వేసినది. అత్తింటి వారినందరిని ఇంట్లో నుండి బయటకు గెంటి వేసి సుమలత ఒక్కటే ఇంట్లో వుంటూ అత్త మామలను కుటుంబ సభ్యులను మానసికంగా వేధిస్తున్నది. అంతే కాకుండా డోన్ లో వున్న ఆడబిడ్డ ఇంటికి వెళ్ళి ఆమెను కూడా బెదిరించినది. కోడలు పెట్టే మానసిక వేధింపులు భరించలేక సుమలత అత్త జయమ్మ కర్నూలు జిల్లా ఎస్.పి గారికి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసింది. న్యాయం చేస్తామని వెల్దుర్తి పోలీసులు ఎలాంటి న్యాయం చేయకుండా నిర్లక్ష్యం వహించారు. బాధితురాలు జయమ్మ ఆమె భర్త వెంకటేశ్వర్లు దాదాపు నాలు గు నెలలుగా కర్నూలులోని బంధు వుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు.

# 'జాతీయ అంకుర దినోత్సవం' సందర్భంగా యువతరం స్ఫూర్తిని ప్రశంసిస్తూ సంస్కృత సుభాషితాన్ని వారితో పంచుకున్న ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 17:'జాతీయ అంకుర దినోత్సవం' నేపథ్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ అంకురావరణంతో అనుసంధాని తులైన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'స్టార్టప్ ఇండియా' కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ ఏడాది వేడుకకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది.

ప్రపంచ అంకురావరణ వ్యవస్థలో భారత్ పురోగమనానికి తోడ్పడిన ప్రజల... ముఖ్యంగా యువత సాహసం, ఆవిష్కరణ స్ఫూర్తి, వ్యవస్థాపనోత్తేజానికి ఈ రోజు ఒక ప్రతీక అని ప్రధానమంత్రి ప్రముఖంగా పేర్కొన్నారు.

**అంకుర సంస్థ పరిణామశీల పాత్రను స్పష్టం చేస్తూ శ్రీ నరేంద్ర మోదీ:**

"మన ఆర్థిక వ్యవస్థ, సామాజిక భవితను రూపుదిద్దే పరిణామాత్మక మార్పులకు అంకుర సంస్థలే చోదకశక్తి. భూగోళం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంతోపాటు ప్రజలకు అవకాశాల సృష్టిలో వాటి కృషి అసాధారణం. సంప్రదాయ పరిస్థితులకు సవాలు విసురుతూ భారీ స్వప్నాలకు సాహసాన్ని జోడించి ముందడుగు వేసిన, అంకుర సంస్థల ద్వారా పరిణామశీల ప్రభావం చూపిన ప్రతి ఒక్కరినీ చూసి నేనెంతో గర్విస్తున్నాను" అని వ్యాఖ్యానించారు.

అలాగే అంకురావరణ వ్యవస్థ బలోపేతానికి భాగస్వాములందరితో సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రధానమంత్రి అన్నారు. రక్షణ, అంతరిక్షం సహా మునుపెన్నడూ ఊహించని రంగాల్లో అంకుర సంస్థల ప్రవేశానికి భారత సంస్కరణల ఎక్స్ ప్రెస్ సానుకూల వాతావరణం సృష్టించిందని ఆయన పేర్కొన్నారు. అంకుర సంస్థలు నేడు స్వయంసమృద్ధ భారత్ రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ముందడుగుకు వెనుదీయని, సమస్యల పరిష్కర్త లుగా మారాలని భావించే యువతకు మద్దతుపై ప్రభుత్వ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు.

అంకుర సంస్థలకు మద్దతిచ్చే పెట్టుబడిదారులు, విద్యా సంస్థలు, సంపోషక సంస్థలు (ఇంక్యుబేటర్), మార్గదర్శకులు (మెంటార్లు) తదితరాలతో కూడిన విస్తృత వ్యవస్థ కృషిని కూడా శ్రీ మోదీ ప్రశంసించారు. యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించడంతోపాటు దేశ వృద్ధి పయనానికి ఈ వ్యవస్థ మార్గదర్శకత్వం, ఆలోచనలు ఎంతగానో తోడ్పడతాయని ఆయన అన్నారు.

ఆవిష్కరణలు, పునరుత్థాన సామర్థ్యం, జాతీయ ప్రగతికి అంకుర సంస్థలు సారథ్యం వహిస్తున్నాయని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

దేశంలోని యువ వ్యవస్థాపకుల దృఢ సంకల్పం, అంకిత భావాన్ని ప్రశంసిస్తూ ఒక సంస్కృత శ్లోకాన్ని శ్రీ మోదీ ఉటంకించారు. వారి నిర్విరామ కృషి అంకుర ప్రపంచంలో కొత్త రికార్డులను సృష్టిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. వికసిత భారత్ స్వప్న సాకారంలో వారి శక్తిసామర్థ్యాలు, అభినివేశం అపరిమిత సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయని చెప్పారు.

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక థ్రెడ్ పోస్ట్ ద్వారా పంపిన సందేశంలో:

"జాతీయ అంకుర దినోత్సవం సందర్భంగా ఈ వ్యవస్థతో ముడిపడిన ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు. ఈ రోజు మనకెంతో ప్రత్యేక... ఎందుకంటే- 'స్టార్టప్ ఇండియా'కు నాంది పలికి పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో మనం ఈ వేడుక నిర్వహించు కుంటున్నాం. ప్రపంచ అంకురావరణ వ్యవస్థలో భారత్ పురోగమనానికి తోడ్పడిన మన ప్రజల... ముఖ్యంగా ఇది మన యువతరం సాహసం, ఆవిష్కరణ స్ఫూర్తి, వ్యవస్థాపనోత్తేజాన్ని సగర్వంగా సంస్మరించుకునే రోజు.

అంకుర సంస్థలు పరిణామశీలతకు చోదక శక్తులు... ఇవి మన ఆర్థిక వ్యవస్థతోపాటు సామాజిక భవితను తీర్చిదిదుతున్నాయి. భూగోళం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంలో వాటి అసాధారణం. దీంతోపాటు ప్రజల కు అవి అపార అవకాశాలను కూడా సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సంప్రదాయ పరిస్థితుల కు సవాలు విసురుతూ భారీ స్వప్నాలకు సాహసాన్ని జోడించి ముందడుగు వేసిన, అంకుర సంస్థల ద్వారా పరిణామశీల ప్రభావం చూపిన ప్రతి ఒక్కరినీ చూసి నేనెంతో గర్విస్తున్నాను.

"అంకురావరణ వ్యవస్థ బలోపేతానికి భాగ స్వాములందరితో సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. రక్షణ, అంతరిక్షం సహా మునుపెన్నడూ ఊహించని రంగాల్లో అంకుర సంస్థల ప్రవేశానికి భారత సంస్కరణల ప్రయాణం సానుకూల వాతావరణం సృష్టించింది. అంకు ర సంస్థలు నేడు స్వయం సమృద్ధ భారత్ రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుండటంపై నేనెంతో గర్విస్తున్నాను. సాహసంతో ముందుకొచ్చి, సమస్యల పరిష్కర్తలుగా ఎదగాలనే దృఢ సంకల్పంగల మన యువతకు మద్దతుపై మేం కట్టుబడి ఉన్నాం.

"అంకుర సంస్థలకు మద్దతిచ్చే పెట్టుబడిదారులు, విద్యా సంస్థలు, సంపోషక సంస్థలు (ఇంక్యుబేటర్), మార్గదర్శకులు (మెంటార్లు) తదితరాలతో కూడిన విస్తృత వ్యవస్థ కృషిని కూడా గుర్తించాల్సిన దినమిది. యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించడంతోపాటు దేశ వృద్ధి పయనానికి ఈ వ్యవస్థ మార్గదర్శకత్వం, ఆలోచనలు ఎంతగానో తోడ్పడతాయి.

"మన యువ మిత్రులు దృఢ సంకల్పం, అంకితభావంతో అంకుర ప్రపంచంలో నిత్యం ఎన్నో కొత్త రికార్డులను సృష్టిస్తు న్నారు. వారి ఉత్సాహం, అభినివేశం వికసిత భారత్ స్వప్న సాకారంలో అతిపెద్ద శక్తిగా ప్రధాన పాత్ర పోషిస్తాయి.

అంటే- "అసాధ్య మనిపించేవి కూడా నిరంతర యత్నంతో సాధ్యమే..పదేపదే ఎగసిపడే సముద్రపు అలలు శిలనైనా అరగదీస్తాయి" అని అర్థం.

# రైతుల కోసం చారిత్రాత్మక సంస్కరణలు: కొత్త విత్తన చట్టం వివరాలను వెల్లడించిన కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ, జనవరి 17:కొత్త విత్తన చట్టం (విత్తన చట్టం 2026) లోని ప్రత్యేకతలను, రైతులపై దాని ప్రభావం గురించి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు మీడియా సమావేశంలో వివరించారు. ఈ ప్రతిపాదిత చట్టం రైతుల రక్షణ, విత్తన నాణ్యత, వ్యవస్థ అంతా పారదర్శకతను నిర్ధరించే లక్ష్యంతో ఒక చారిత్రాత్మక ముందడుగు అని కేంద్ర మంత్రి అన్నారు.

**రైతులకు ప్రతి విత్తనం గురించి పూర్తి సమాచారం**

ఈ చట్టం ద్వారా దేశవ్యాప్తంగా "విత్తనం ఎక్కడ ఉత్పత్తి అయింది, ఏ డీలర్ దానిని సరఫరా చేశారు, ఎవరు దానిని అమ్మారు" అనే విషయాలు తెలుసుకోగలిగే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ చౌహాన్ తెలిపారు. ప్రతి విత్తన ప్యాకెట్‌పై ఒక క్యూఆర్ కోడ్ ఉంటుంది. దీనిని స్కాన్ చేయడం ద్వారా రైతులు దాని మూలం గురించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఇది నకిలీ లేదా నాణ్యత లేని విత్తనాల అమ్మకాలను నిరోధించడమే కాకుండా, ఒకవేళ అలాంటి విత్తనాలు మార్కెట్లోకి ప్రవేశిస్తే, దానికి బాధ్యులైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవడానికి కూడా వీలు కల్పిస్తుంది.

**ఇక నాసిరకం విత్తనాలు వ్యవస్థలోకి ప్రవేశించవు**

ట్రేసబిలిటీని అమలు చేసిన తర్వాత, నకిలీ లేదా నాణ్యత లేని విత్తనాలను వెంటనే గుర్తించవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రి అన్నారు. "నాసిరకం విత్తనాలు వ్యవస్థలోకి రావు, ఒకవేళ వచ్చినా అవి దొరికిపోతాయి. అలాంటి విత్తనాలను సరఫరా చేసేవారికి శిక్ష పడుతుంది" అని ఆయన అన్నారు. ఇది రైతులను తప్పు దారి పట్టించే కంపెనీలు, డీలర్ల ఏకపక్ష విధానాలకు అడ్డుకట్ట వేస్తుంది.

**విత్తన కంపెనీల రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

ప్రతి విత్తన కంపెనీ ఇప్పుడు తప్పని సరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఇందువల్ల ఏ కంపెనీలకు కార్యకలాపాలు నిర్వహించడానికి అధికారం ఉందో స్పష్టం అవుతుందని శ్రీ చౌహాన్ తెలిపారు. "రిజిస్టర్డ్ కంపెనీల వివరాలు అందుబాటులో ఉంటాయి. అనధికార విక్రయదారులు విత్తనాలను అమ్మడానికి ఎంత మాత్రం అనుమతి ఉండదు" అని ఆయన స్పష్టం చేశారు. ఇది మార్కెట్ నుంచి నకిలీ కంపెనీలను తొలగిస్తుంది. రైతులకు విశ్వసనీయమైన వనరుల ద్వారా మాత్రమే విత్తనాలు అందేలా చేస్తుంది.

**సంప్రదాయ విత్తనాలపై ఎలాంటి ఆంక్షలు ఉండవు**

రైతులు ఉపయోగించే సంప్రదాయ విత్తనాలపై కొత్త చట్టం ఆంక్షలు విధిస్తుందనే ఆందోళనలను మంత్రి తోసిపుచ్చారు. రైతులు తమ స్వంత విత్తనాలను విత్తుకోవచ్చు. అలాగే ఇతర రైతులతో విత్తనాలను పంచుకోవచ్చు. స్థానిక స్థాయిలో కొనసాగుతున్న సంప్రదాయ విత్తన మార్పిడి విధానానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు" ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విత్తనాలు వేసే సమయంలో రైతులు విత్తనాలను పరస్పరం మార్పిడి చేసుకుని, తర్వాత అదనపు పరిమాణంతో తిరిగి ఇవ్వడం సాధారణ ఆచారమని ఆయన ఉదహరించారు. ఇలాంటి పద్ధతులు యథావిధిగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

**నాసిరకం విత్తనాలు అమ్మితే రూ. 30 లక్షల జరిమానా, శిక్ష**

విత్తన నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. "గతంలో, జరిమానా రూ. 500 వరకు ఉండేది. ఇప్పుడు రూ. 30 లక్షల వరకు జరిమానా విధించే ప్రతిపాదన ఉంది. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా నేరానికి పాల్పడితే, శిక్ష విధించే నిబంధన కూడా ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. అన్ని కంపెనీలు తప్పు చేయవని అంగీకరిస్తూనే, రైతులను మోసం చేసే వారిపైనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఐసీఏఆర్, భారతీయ కంపెనీలదే బలమైన పాత్ర**

విత్తన చట్టంలో మూడు స్థాయిలలో నిబంధనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. 1. ప్రభుత్వ రంగం (భారత వ్యవసాయ పరిశోధనా మండలి, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు), 2. అధిక నాణ్యత కలిగిన విత్తనాలను ఉత్పత్తి చేసే దేశీయ కంపెనీలు 3. విదేశీ విత్తనాల కోసం సరైన మూల్యాంకన విధానం. (విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న విత్తనాలను క్షుణ్ణంగా పరీక్షించి, మూల్యాంకనం చేసిన తర్వాతే ఆమోదం). "నాణ్యమైన విత్తనాలు రైతులకు చేరేలా మన ప్రభుత్వ సంస్థలను, దేశీయ ప్రైవేట్ రంగాన్ని బలోపేతం చేస్తామని" కేంద్ర మంత్రి తెలిపారు.

**రైతుల కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు**

రైతుల్లో అవగాహన లోపంపై శ్రీ చౌహాన్ మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రగతిశీల రైతులు గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించేందుకు 'వికసిత కృషి సంకల్ప్ అభియాన్' వంటి కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 731 కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే) విత్తన నాణ్యత, విత్తన ఎంపిక, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాల గురించి రైతులకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.

**నకిలీ విత్తనాలు అమ్మే వారికి కఠిన శిక్ష**

ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, ఉద్దేశపూర్వకంగా నాసిరకం విత్తనాలను ఉత్పత్తి చేసే లేదా విక్రయించే ఎవరికైనా మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 30 లక్షల వరకు జరిమానా విధించవచ్చని కేంద్ర మంత్రి అన్నారు. "గతంలో చట్టం బలహీనంగా ఉండేది. ఇప్పుడు రైతులకి న్యాయం జరిగేలా దానిని సమర్థవంతంగా మార్చాం" అని ఆయన అన్నారు.

**కాలంచెల్లిన 1966 చట్టం నవీకరణ**

ప్రస్తుతం ఉన్న 1966 నాటి విత్తన చట్టం, ఆధునిక సాంకేతికత లేదా డేటా వ్యవస్థలు లేని కాలానికి చెందినదని శ్రీ చౌహాన్ అన్నారు. "ట్రేసబిలిటీ, డిజిటల్ రికార్డులు, జవాబుదారీతనం ఆధారంగా ఇప్పుడు ఆధునిక చట్టాన్ని తీసుకువస్తున్నాం. దీనివల్ల భవిష్యత్తులో ఏ రైతు మోసపోడు" అని తెలిపారు.

**రాష్ట్రాల హక్కులు యథాతథం**

కొత్త చట్టం రాష్ట్రాల అధికారాలను నీరుగార్చవచ్చనే ఆందోళనలనుద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడుతూ, "వ్యవసాయం రాష్ట్ర పరిధిలోని అంశం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు చెక్కుచెదరకుండా ఉంటాయి. కేంద్రం కేవలం సమన్వయం మాత్రమే చేస్తుంది, రాష్ట్రాల సహకారంతోనే చట్టం అమలు జరుగుతుంది'' అని స్పష్టం చేశారు.ప్రతి రైతుకు నాణ్యమైన విత్త నాలు అందేలా చూడటమే ప్రభు త్వ లక్ష్యం అని శ్రీ చౌహాన్ పున రుద్ఘాటించారు.

''మంచి కంపె నీలకు ప్రోత్సహం లభిస్తుం ది. అలాగే తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి.ఇదే కొత్త చట్టం సారాంశం" అని అన్నారు. విత్తన చట్టం 2026 ద్వారా, ప్రభుత్వం రైతులకు సురక్షితమైన, నమ్మకమైన, మంచి దిగుబడి విత్తనాలను అందించడానికి, నమ్మకాన్ని బలోపేతం చేయడానికి, దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఒక నిర్ణయాత్మక అడుగు వేస్తోందని ఆయన అన్నారు.

# టెలికమ్యూనికేషన్స్ సహకారం విషయంలో ఉమ్మడి ఉద్దేశ్య ప్రకటనపై (జేడీఐ)

న్యూఢిల్లీ, జనవరి 17:2026 జనవరి 12-13 తేదీలలో భారత్‌లో జర్మనీ ఛాన్స్‌లర్ శ్రీ ఫ్రెడరిక్ మెర్జ్ చేపట్టిన అధికారిక పర్యటన సందర్భంగా టెలికమ్యూనికేషన్స్ సహకారంపై ఇరు దేశాలు ఒక ఉమ్మడి ఉద్దేశ్య ప్రకటనపై (జేడీఐ) సంతకాలు చేశాయి. భారత ప్రభుత్వం తరపున టెలికాం సెక్రటరీ శ్రీ అమిత్ అగర్వాల్, జర్మనీ ప్రభుత్వం తరపున భారత్‌లోని జర్మనీ రాయబారి డాక్టర్ ఫిలిప్ అకెర్‌మాన్ ఈ ఉమ్మడి ప్రకటనపై సంతకాలు చేశారు.

భారత ప్రధాని, జర్మనీ ఛాన్స్‌లర్ మధ్య జరిగిన చర్చల ఫలితంగా వెలువడిన అత్యంత కీలక అంశాల్లో జేడీఐ ఒకటిగా ఉంది. భారత ప్రభుత్వపు టెలికమ్యూనికేషన్స్ శాఖ (డీఓటీ), జర్మనీ ప్రభుత్వపు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్- గవర్నమెంట్ మోడర్నైజేషన్ మంత్రిత్వ శాఖ (బీఎండీఎస్) మధ్య ఈ ప్రకటన ఒప్పందం కుదిరింది.

భారత్-జర్మనీ సంబంధాల్లో ఉన్న పురోగతి, నిరంతర ఉన్నత స్థాయి చర్చల ఆధారంగా టెలికమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ సాంకేతికత (ఐసీటీ) రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ ఉమ్మడి ప్రకటన ప్రతిబింబిస్తోంది.

ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థల భాగస్వామ్యంతో కూడిన ప్రత్యేక వర్కింగ్ గ్రూపుల మద్దతుతో క్రమబద్ధమైన సంప్రదింపులు, ఉన్నత స్థాయి వార్షిక సమావేశాల కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ఈ జేడీఏ ఏర్పాటు చేస్తుంది. ఈ చర్చలు నిర్మాణాత్మక, ఫలితాల ఆధారిత సహకారాన్ని నిర్ధారించడంలో సహాయపడతాయి.

ఈ జేడీఐలో భాగంగా సమాచారం- ఉత్తమ పద్ధతుల నిరంతర మార్పిడి, వర్ధమాన- భవిష్యత్తు సాంకేతికతలలో సహకారాన్ని ప్రోత్సహించడం, విధానపరమైన నిబంధనలు, తయారీ, వ్యాపార సౌలభ్యం వంటి రంగాలలో ఉమ్మడి కృషిని పెంపొందించుకోవడానికి రెండు దేశాలు అంగీకరించాయి.

ఉభయ పక్షాల ప్రాధాన్యతలకు అనుగుణంగా పరస్పర ఆసక్తి ఉన్న నిర్దిష్ట లక్ష్యాలను వివరించే ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్న ఆకాంక్షను రెండు దేశాలు వ్యక్తం చేశాయి. టెలికమ్యూనికేషన్స్ - డిజిటల్ అభివృద్ధిపై ఉమ్మడి దృక్పథాన్ని పెంపొందించడానికి, పరస్పర అవగాహనను పెంపొందించడానికి సంబంధిత అంతర్జాతీయ వేదికలలో కలిసి పనిచేయడానికి కూడా ఇరు దేశాలు సుముఖతను వ్యక్తం చేశాయి.

ఈ ఉమ్మడి ఉద్దేశ్య ప్రకటనపై సంతకాలు చేయడం అనేది టెలికమ్యూనికేషన్స్, ఐసీటీ రంగాలలో భారత్-జర్మనీ సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఒక ముఖ్యమైన అడుగు. ఇది అందరికీ లబ్ధి చేకూర్చే, సుస్థిరమైన డిజిటల్ పరివర్తన అనే ఉమ్మడి లక్ష్యానికి బలమైన మద్దతును ఇస్తుంది.

# మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటిన ఏఐఎంఐఎం

ముంబై జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటింది. కీలక మున్సిపల్ కార్పొరేషన్లలో 125 స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్ర రాజకీయాలలో ఒక బలమైన శక్తిగా తన ఉనికిని చాటుకున్నది. ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఈ విజయానికి తీవ్రంగా కృషి చేశారు. సోదరుడు అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమీకరించారు. కాగా, జనవరి 3 నుంచి 13 వరకు ఇద్దరు సోదరులు కలిసి ఔరంగాబాద్, మాలేగావ్, నాందేడ్, నాగ్‌పూర్, ముంబై అంతటా 12కు పైగా బహిరంగ సభల్లో ప్రసంగించారు. వీలైనన్ని ఎక్కువ సభల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్లలో ప్రయాణించారు. ఎన్నికల ప్రచారంలో స్థానిక సమస్యలను అసదుద్దీన్ ఒవైసీ బలంగా లేవనెత్తారు. మౌలిక సదుపాయాలు, తాగు నీరు, పారిశుధ్యం, పౌర సేవా లోపాలను ఎత్తిచూపారు. ఈ సమస్యల పరిష్కారంపై ఓటర్లకు హామీ ఇచ్చారు. మరోవైపు చిన్న కమ్యూనిటీ ర్యాలీలతో పాటు పాద యాత్ర ద్వారా స్థానికులకు అసదుద్దీన్ ఒవైసీ చేరువయ్యారు. తన ప్రసంగాల్లో రాజకీయాల్లో మహిళల పాత్ర గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఇస్లాంలో మహిళల శక్తిని చాటేందుకు మతపరమైన కొటేషన్లను ప్రస్తావించారు. బీహార్‌లో మహిళా ఓటర్లు పార్టీని ఎలా గెలిపించారో అన్నది ఉదాహరించారు. కాంగ్రెస్, శివసేన, ఇతర పార్టీల దొంగ హామీలను నిలదీశారు. అలాగే మహారాష్ట్రలోని పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించి వారిని సమన్వయం చేశారు.

# తుగ్లక్ పరిపాలన ఎలా ఉంటుందో ఇవాళ రాష్ట్రంలో ప్రత్యక్షంగా చూస్తున్నాం

## -బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తుగ్లక్ పరిపాలన ఎలా ఉంటుందో ఇవాళ రాష్ట్రంలో



ప్రత్యక్షంగా చూస్తున్నామని కేటీఆర్ అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు అటకెక్కాయని.. 420 హామీలు ఏమయ్యాయో తెలియదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సికింద్రాబాద్, హైదరాబాద్‌లది శతాబ్దాల చరిత్ర అని తెలిపారు. 1500 సంవత్సరంలో హైదరా బాద్ నగరానికి కులీకుతుబ్ షా బీజం వేశారని పేర్కొన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్ రెండు కళ్లు అని.. అందుకే అవి ట్విన్ సిటీస్‌గా పేరుగాంచాయని అన్నారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ ఐడెంటిటీని తొలగించాలని చూస్తున్నాడని మండిపడ్డారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ర్యాలీకి సిద్ధమయ్యారని తెలిపారు. పార్టీలకు అతీతంగా శాంతియుత ర్యాలీకి పిలుపునిచ్చారని అన్నారు. శాంతి ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీని కూడా ఆహ్వానించారని తెలిపారు. మా ప్రజాప్రతి నిధులమంతా సంఘీభావం తెలుపుదామని సిద్ధమయ్యామని పేర్కొన్నారు. కానీ వేలాది మందిని ఎక్కడికక్కడ అరెస్టులు చేశారని తెలిపారు. తమను కూడా తెలంగాణ భవన్‌లో నిర్బంధించారని చెప్పారు. అరెస్టులు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కోర్టుకు వెళ్లి న్యాయం కోసం పోరాడుతామని స్పష్టంచేశారు. రిపబ్లిక్ డేకు పది రోజుల ముందు తెలంగాణలో హక్కుల ఖూనీ జరిగిందని అన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతున్నాడని.. మరి ఇదేనా మీ ప్రజాస్వామ్యం అని మండిపడ్డారు. సికింద్రాబాద్ బిడ్డలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సికింద్రాబాద్ జిల్లా చేసే ఆలోచన చేస్తామని తెలిపారు.

# ఎస్ఐఎస్ఎఫ్-2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## -విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్

సంగారెడ్డి, జనవరి 17 (నేటి నిజం ప్రతినిధి) రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా



సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ ?2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు.

ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్?2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రధానంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగు నీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు,ఉపాధ్యా

యులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు.

సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొనున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, మీడియా కమిటీ కన్వీనర్ , జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్, విజయ కుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ర్యాలీపై కాంగ్రెస్ సర్కార్ ఉక్కుపాదం

## -ప్రభుత్వం పై మండిపడ్డ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); సికింద్రాబాద్ అస్తిత్వం కాపాడుకునేందుకు చేపట్టిన శాంతియుత ర్యాలీపై కాంగ్రెస్ సర్కార్ ఉక్కుపాదం మోపడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యమే మా ఏడో గ్యారంటీ అని చెప్పిన రేంత్ రెడ్డి .. నేడు ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణచివేస్తూ నిరంకుశత్వమే మా పాలసీ అని నిరూపిస్తున్నారని విమర్శించారు.సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం మా పార్టీ సీనియర్ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం, కార్యకర్తలను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని పోలీస్ రాజ్యంగా మార్చడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. గాంధేయ మార్గంలో శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని అడ్డుకోవద్దని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.. మీ నిర్బంధాలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. చారిత్రక సికింద్రాబాద్ అస్తిత్వం కోసం మా పోరాటం ఆగదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యమే మా ఏడవ గ్యారంటీ అని చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణచివేస్తూ నిరంకుశత్వమే మా పాలసీ అని నిరూపిస్తున్నారు.

# సిటీ బస్సుల్లో మగవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అమలు

## -జనరల్ సెక్రటరీ ఇడప్పుడి కే పళనిస్వామి ప్రకటించారు

### -తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అందరి ఫోకస్ తనవైపు తిప్పుకునే పనిలో పడిన ఏఐఏడీఎంకే

చెన్నయ్ జనవరి 17 (ఎ3క్స ప్రెస్ న్యూస్ );ఎన్నికలు వస్తున్నాయంటే చాలు.. హామీలు ఇచ్చేందుకు రెడీగా ఉంటాయి రాజకీయ పార్టీలు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసిన సందర్భాలున్నాయి. కొన్నిసార్లు ఆ హామీలు అమలవుతున్న సమయంలో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తిన సందర్భాలు చాలా కనిపిస్తానే ఉంటాయి. అలాంటి హామీల్లో ఒకటి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. ఈ స్కీమ్ అనగానే మొదట గుర్తొచ్చేది కర్ణాటక రాష్ట్రం. అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసింది. ఆ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు స్కీమ్‌ను అమలు చేసింది.అయితే ఈ రెండు రాష్ట్రాల్లో ఉచిత ప్రయాణాలపై హర్షాతికాల కన్నా.. విమర్శలే ఎక్కువగా వస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ స్కీమ్ అమలవుతున్న విషయం తెలిసిందే. కొన్ని ప్రాంతాల్లో ఆడవాళ్లకేనా.. మగవాళ్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలంటూ డిమాండ్లు అక్కడక్కడా కనిపిస్తూనే ఉన్నాయి. ఈ డిమాండ్‌ను ఓ రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అందరి ఫోకస్ తనవైపు తిప్పుకునే పనిలో పడింది. ఇంతకీ ఈ ఆఫర్ ఎక్కడనుకుంటున్నారా..? తమిళనాడు 2026 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏఐఏడీఎంకే పార్టీ తమ ఎన్నికల వాగ్దానాల్లో ఈ హామీని ప్రకటించింది.తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిటీ బస్సుల్లో మగవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అమలు చేస్తామని ఏఐఏడీఎంకే జనరల్ సెక్రటరీ ఇడప్పుడి కే పళనిస్వామి ప్రకటించారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి పురుషులపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇప్పటికే మహిళలకు సిటీ బస్సుల్లో ఉన్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అలాగే కొనసాగుతుందని వెల్లడించారు. మరి ఈ స్కీమ్ ఎంతమందిని ఆకరిస్తుంది.. ఏఐఏడీఎంకేను గెలిపించడంలో కీ రోల్ పోషిస్తుందా.. అనేది ఆసక్తి నెలకొంది. మొదటి దశ ఎన్నికల వాగ్దానాల్లో మరో నాలుగు హామీలను కూడా ప్రకటించింది ఏఐఏడీఎంకే.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

తిరుపతి, జనవరి 17: జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు భీమ్‌గల్ ఎస్సై సీహెచ్ తిరుపతి ఆధ్వర్యంలో శనివారం లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉపాధ్యాయ బృందానికి 'అరైవ్- అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పొన్నం సత్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ కమిషనర్ సూచనలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్- అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఎస్సై సిహెచ్ తిరుపతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాద సమయంలో ప్రాణ రక్షణకు కవచంలా పని చేస్తుందని తెలిపారు. అ జాగ్రత్త వల్ల, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమని హెచ్చరించారు.

యువత రాష్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్ యువకులకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. యువతీ యువకులు 18 సంవత్సరాలు పైబడిన వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నప్పుడే వాహనాలను నడిపి ఇవ్వాలని




సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ షఫీ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకుండా బాధ్యతతో కలిగిన డ్రైవింగ్ చేస్తూ పోలీసులను సహకరిస్తూ వాహనాలను నడిపోవాలని కోరారు.

ఈ సందర్భంగా పాఠశాల బస్సు నడిపించే డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాధా కిషన్ నాయర్, ప్రైమరీ స్కూల్ ఇన్చార్జ్ బిన్ను, ఏవో ప్రకాష్, మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యా బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

## -రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ.

సంగారెడ్డి, జనవరి 17 (నేటి నిజం ప్రతినిధి)మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్ బి జోగిపేట్ , గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్ , జిన్నారం , కోహీర్, నారాయణఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు.

కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.

జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు , ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహీర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు, సదాశివపేట మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు, జహీరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 37 వార్డు స్థానాల కోసం ఎస్.సి, ఎస్సీ (మహిళా), ఎస్.టి, ఎస్టీ(మహిళా), బి.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వుడు, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు.

సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1 వార్డు కేటాయించబడగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు ఖరారయ్యాయని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. అదేవిధంగా బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు జనరల్ కేటగిరీకి 8 , అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు.

జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 9, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

సదాశివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 5 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

జిన్నారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

కోహీర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒకటి, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 5, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి మూడు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వుడ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జెడ్పి సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి నాళం కృష్ణారావు



–జనవరి 18...నాళం కృష్ణారావు జయంతి

నాళం కృష్ణారావు (జనవరి 18 , 1881 – మార్చి 17, 1961) బాల సాహిత్యబ్రహ్మ, మధుర కవి. తెలుగు వైతాళికుడు. సంఘ సంస్కర్త. గౌతమీ గ్రంథాలయం స్థాపకుడు."మానవసేవ" పత్రిక సంపాదకులు. స్వాతంత్ర్య సమర యోధుడు, బహు భాషావేత్త.

బ్రహ్మ సమాజం మతస్థుడిగా తన గురువు అయిన కందుకూరి వీరేశలింగం పంతులుగారి కన్నా ముందే జంధ్యాన్ని పరి త్యజించారు. స్త్రీ విద్యను ప్రోత్సహించారు. వితంతు వివాహాలు జరిపించారు.ఇతర కులస్థులతో తన పెద్ద కుమారునికి వివాహం జరిపించారు. చింతా శేషయ్య అనే అట్టడుగు కులస్థుడికి తన యింట్లో నివాసం ఏర్పరిచి బ్రహ్మ మతస్థుడిగా తీర్చిదిద్దారు.

ఇక సాహిత్యం విషయానికి వస్తే...నాళం కృష్ణారావు అద్భుతమైన భావుకుడు.

బాలసాహిత్యంలో నాళంది అగ్రస్థానం. ప్రకృతి కవిత్వంలో, భావ కవిత్వంలో నాళంది అందె వేసిన చేయి. అయన పద్యాలు తెలుగు భాషకు సొబగులు. వాటిని చదివితే తెలుగు భాష సుపరిచితమై, పద్య రచనా పాటవం పెరుగుతుంది. వినూత్న

భావాలు మదిలో మెదలుతాయి. చిన్న చిన్న కథల్ని తేటగీతి పద్యాల్లో చెప్పటం నాళం ప్రత్యేకత.

ముఖ్యంగా పిల్లలకు తేలికగా అర్థమయ్యే రీతిలో పద్యాలు రచించారు. చిన్ని చిన్ని పదాలతో తేట తెలుగు పలుకుల రుచి చూపించారు. తేటగీతులలో అద్భుత కావ్యరచనలు చేశారు.

నాళం కృష్ణారావు 1881 జనవరి 18 తేదీన నాళం కామరాజు, లక్ష్మమ్మల చివరి సంతానంగా తూర్పు గోదావరి జిల్లా మండపేట గ్రామంలో జన్మించారు.

1911–15 ప్రాంతాలలో ఆయన నిర్వహించిన తొలి తెలుగు సచిత్రమాస పత్రిక 'మానవ సేవ'.

పుస్తక పఠనాసక్తిని కలిగించేందుకు 1898వ సంవత్సరంలో రాజమహేంద్ర వరంలో వీరేశలింగం గ్రంథ భాండాగారాన్ని నెలకొల్పారు. అదే క్రమంగా వృద్ధి చెంది వసురాయ గ్రంథ మండలిగా మారింది. దానికే సర్వజన గ్రంథ మండలి అనే పేరు కూడా వచ్చింది. ఎలాంటి విచక్షణకు తావు లేకుండా సమాజం లోని సర్వ సభ్యులకు గ్రంథాలయం ప్రవేశాన్ని కలిగించింది.

కృష్ణారావు పదిహేడో ఏట రాజమండ్రిలో గౌతమీ గ్రంథాలయాన్ని స్థాపించారు. ఈ గ్రంథాలయమే ఈ నాటికీ అదే పేరుతో ఆంధ్ర దేశంలోని విలువైన, ప్రముఖమైన గ్రంథాలయాల్లో ఒకటిగా విరాజిల్లుతున్నది. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అధ్యక్షులుగా, నాళం కృష్ణారావు కార్యదర్శిగా ఉన్న రోజుల్లో స్వర్ణయుగాన్ని చూసింది గౌతమి. శ్రీకృష్ణరాయ ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని సంకలనం చేశారు. కందుకూరి వీరేశలింగం పంతులు స్థాపించిన హితకారిణీ సమాజానికి, వీరేశలింగ పాఠశాలకు పంతులు తర్వాత జీవితాంతం అధ్యక్షులుగా పని చేశారు.

ఆయన రాసిన 'గాంధీ విజయధ్వజ నాటకం' (1921), 'గాంధీ దశావతార లీలలు' (1932) గ్రంథాలను బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. పదివేల సామెతలు జాతీయ లోకోక్తులు పేరుతో సేకరించారు. కృష్ణారావు లాఠీఛార్జి, జైలు జీవితం మరొక పార్శ్వం సాహిత్యం. బాల్యం నుండి తుదిశ్వాస వరకు తేటగీతులలో కావ్య రచన చేశారు. కృష్ణారావు ఆశలన్నీ భావిభారత పౌరులయిన పిల్లల పైనే ఉండేవి. అందుకే ఆయన కావ్యనాయకుడు పిల్లవాడు. ఆయా 'గోరుముద్దలు', 'మీగడ తరగలు', 'వెన్నె బడుగలు', 'పాల తరగలు' 'తేనె చినుకలు' తినిపిం చారు. 'వెన్నెల వెలుగులు', 'విరిదండ', 'దీపావళి' 'పాపాయి' లను అందించారు.

మీగడ తరకలు (కవితాసంకలనం)

గోరుముద్దలు, వెన్న బుడగలు, పాల తరకలు, తేనె చినుకులు,

వెన్నెల వెలుగులు, విరిదండ, దీపావళి, ముద్దు – పాపాయి,

గ్రంథాలయ సూక్తులు, మిత్ర లేఖావళి, అనుతాపము,

దేశమాత పరిదేవనము,

వితంతు వివాహ చరిత్ర,

స్త్రీల యెడ పురుషుల గావించు, పంచ మహా పాతకాలు, ప్రేమ సాగరము, తెలుగు జాతీయములు, శ్రీ కృష్ణరాయాంధ్ర విజ్ఞాన సర్వస్వము, గాంధీమహాత్ముని దశావతార లీలలు తదితర రచనలు చేశారు. వీటిలో కొన్ని పుస్తకాలను గుంటూరులోని బొమ్మిడాల ఛారిటబుల్ ట్రస్ట్ వారు 2011 లో పునర్ముద్రణ గావించారు.

ఆయన సతీమణి నాళం సుశీలమ్మ తమ విదేశీ వస్త్రాలన్నీ దహనం చేసి, మహాత్ముడు రాజమండ్రి వచ్చినప్పుడు ఆయనకు పండ్లరసం అందించారు.

కృష్ణారావు నిరాడంబరుడు. కీర్తికాంక్షా రహితుడు. 'సేవ'కే ప్రాధాన్యం ఇచ్చిన మనిషి. తమ అనంతరం మానవసేవ చేయాల్సిందిగా, తన తనయ కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మను నిర్దేశించారు. 1961 మార్చి 17 న మరణించారు.



–రామ కిష్టయ్య
సంగన భట్ల,
9440595494

# ఘనంగా బిజెపి విజయ్ సంకల్ప సమ్మేళనం

## పార్టీ శ్రేణులకు పార్టీ రథసారథి ఎన్.రాంచందర్ రావు దిశానిర్దేశం




హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఒ మున్సిపాలిటీ ఎన్నికల విజయ్ సంకల్ప సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు, బిజెపి శాసనసభా పక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి , బిజెపి శాసనమండలి పక్ష నేత ఏవీఎన్ రెడ్డి , ఎంపీలు ఈటల రాజేందర్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి , నగేష్ , శాసనసభ్యులు పాయల్ శంకర్ , వెంకటరమణా రెడ్డి , రామారావు పాటిల్ , సూర్యనారాయణ గుప్తా , ఎమ్మెల్సీలు అంజిరెడ్డి , మల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్ గారు, బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతమ్ రావు , వేముల అశోక్ , శ్రీ తూళ్ల వీరేందర్ గౌడ్ , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ , మాధవి , సీనియర్ నాయకులు గరికపాటి మోహన్ రావు , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, బిజెపి మోర్చా నాయకులు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులకు పార్టీ రథసారథి ఎన్.రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది.తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి.రానున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు 52 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో ఒక వంతు హైదరాబాద్‌లో, మరొక వంతు గ్రామీణ ప్రాంతాల్లో, మూడో వంతు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో నివసిస్తున్నారు.మన భవిష్యత్తు బాగుండాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి. పట్టణాలు అభివృద్ధి చెందాలంటే, పేదలకు ఇండ్లు రావాలంటే, ఆరోగ్య భద్రత కావాలంటే– అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చే పథకాల ద్వారానే సాధ్యం. వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోంది.ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదు? ఫసల్ బీమా యోజనను ఎందుకు అమలు చేయడం లేదు? కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ఇటీవల కేరళలోని త్రివేంద్రం రాజధానిలో కమ్యూనిస్టు అడ్డాలో కాషాయ జెండాను ఎగురవేశాం. వందలాది బిజెపి కార్యకర్తల త్యాగాల ఫలితంగా అక్కడ కాషాయ జెండా ఎగిరింది.అదే విధంగా మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించింది. 29 మున్సిపల్ కార్పొరేషన్లలో 25 కార్పొరేషన్లను బిజెపి కైవసం చేసుకుంది. అలాగే తెలంగాణలోనూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు ఆదరణ చూపాలని కోరుతున్నాను.వేము సేవ కోసమే వచ్చాం. ప్రజల పక్షాన నిలుస్తాం. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతాం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడతాం. అందుకే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కోరుతున్నానన్నారు.


# అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా విభజనలు చేస్తున్నారు..

–రిజర్వేషన్లలో కూడా అనేక అవకతవకలు చేశారు
–మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్




హైదరాబాద్ జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా విభజనలు చేస్తున్నారు..రిజర్వేషన్లలో కూడా అనేక అవకతవకలు చేశారు మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. గత ప్రభుత్వం ఇదే పనిచేసింది ఈ ప్రభుత్వం కూడా అదే పని చేస్తుంది.శనివారం మీడియా తో మాట్లాడుతూ జనాభా మార్చడం, బౌండరీలు మార్చడంతో గెలవాలని ప్రయత్నం చేయడం వృధా ప్రయాస అని,సికింద్రాబాద్ పేరును ఎవరు తక్కువ చేయకూడదు అలా అని మల్లజిగిరిని కూడా తక్కువ చేయవద్దన్నారు.మల్కాజ్గిరి పార్లమెంటు దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం. ఇప్పుడు మల్కాజ్గిరి కార్పొరేషన్ లో ఉన్న కార్పొరేటర్లందరూ మల్కాజ్గిరి జిల్లాకు చెందినవారే. దీనిని సికింద్రాబాద్లో కలపాలి అనడం సరికాదు. సికింద్రాబాద్ చరిత్ర, గ్లామర్, గొప్పదనానికి నేను వ్యతిరేకం కాదు. కానీ మల్కాజిగిరి పేరు మార్చమనడం సరికాదు. మార్చాలి అనే వారు అనాడు అధికారంలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు సికింద్రాబాద్ పేరు జిల్లాకు పెట్టమని అడగలేదు ? ఆనాడు ఎందుకు చేయలేదు అని అడుగుతున్న. ఈ ద్వంద ప్రమాణాలు సరికాదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే రెండేళ్లయిన మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో పాత బకాయిలను చెల్లించలేకపోయింది. మా దగ్గర ఒక్క రూపాయి లేదు బ్యాంకు దగ్గరకు అప్పు కు వెళ్దామంటే దొంగల లెక్క చూస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రిగా నే చెప్పారు. నన్ను కోసిన రూపాయి లేదు అంటున్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్కు ఓటు వేసినా ఇవ్వడానికి డబ్బులు లేవు. ఇప్పుడు పట్టణాల్లో వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉంది. బిఆర్ఎస్ అక్కడ లేదు, ఇక్కడా లేదు.. వారిది కత్తి కాదు నెత్తి కాదు. వారికి ఓటు వేసినా ఒరిగేది లేదు. మున్సిపాలిటీలు బాగుపడాలంటే భారతీయ జనతా పార్టీ గెలవాలని భావన ప్రజల్లో ఉంది. ఎవరెన్ని మాటలు చెప్పిన రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని నమ్మకం నాకుంది.


# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం కమిటీ నాయకులు



రాజన్న సిరిసిల్ల, జనవరి 17: నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 80 లక్షల లతో అసంపూర్తిగా ఉన్న షాదిఖాన నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో షాది ఖానా నిర్మాణానికి గాను రూ80 లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను వేములవాడ పట్టణ మైనార్టీ సంఘం అధ్యక్షులు మహమ్మద్ అక్రమ్ తో పాటు కమిటీ సభ్యులు హృదయ పూర్వక ధన్య వాదాలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పట్టణ అధ్యక్షుడు అక్రమ్ మాట్లాడుత గతంలో ఇచ్చిన మాటను నిలబె ట్టుకుంట నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాబీర్, ముస్లిం నాయకులు పీర్ మహమ్మద్, సర్వర్ అలీ, అబ్దుల్ రజాక్, సయ్యద్ సాబీర్, షేక్ ఇంతియాజ్, సోహెల్, ముష్మ, ఇష్తాకర్, తదితరులు ఉన్నారు.

# ప్రతీ బూత్‌ను పటిష్టం చేయండి...

–జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి.



కరీంనగర్, జనవరి 17: (నేటినిజం ప్రతినిధి) ప్రతీ బూత్ ను పటిష్టపర్చేలా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి సూచించారు. బూత్ నిర్మాన్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా శనివారం కొత్తపల్లి లో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీ ఇచ్చిన సూచనల మేరకు ప్రతీ బూత్ లో 12 మందితో కమిటీ ని ఏర్పర్చే విదంగా ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు. బిఎల్ఏ 2 ను తప్పకుండా నియమించాలని తెలిపారు. ఇప్పటికే కమిటీ నియామకమైనట్లయితే అట్టి కమిటీ ని పునఃపరిశీలన చేయాలని అధ్యక్షులతో పేర్కొన్నారు. ప్రతీ బూత్ లో 6 కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని తెలిపారు.

ఈ నెల 20 నుండి 25 వరకు బూత్ నిర్మాన్ అభియాన్ ను పూర్తి చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ అందె శేఖర్, బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్,కోశాధికారి పిస్క క్రిష్ణకిషోర్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,జంగ సునీల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రామిడి మహేందర్ రెడ్డి, సతీష్,కామెర వెంకటేష్, మహేష్,ప్రవీణ్, సుగుణాకర్, శ్రీనివాస్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డిగా నేను మాట ఇస్తున్నా...

–సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తా
–సంగారెడ్డి మున్సిపాలిటీ లో ఇంటి స్థలం లేనివారితో ముఖా ముఖి సమావేశం



సంగారెడ్డి జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జగ్గారెడ్డి గా నేను మాట ఇస్తున్నా... సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తానని లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లో 2012–2013 లో ఇళ్ల పట్టా పొందిన వారితో పాటు ఇంటి స్థలం లేనివారితో సంగారెడ్డి గంజ్ మైదాన్ లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల ముఖా ముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గ రెడ్డి మాట్లాడుతూ కిరాయి ఇళ్లలో ఉండేవాళ్ల కష్టాలు నాకే ఎక్కువగా తెలుసు– 22 సంవత్సరాలు కిరాయి ఇంటి లోనే ఉన్న.. అందుకే మీకు సొంత ఇంటి జాగ ఉండాలని ప్రయత్నం చేస్తున్న – ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరం లోనే అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సంగారెడ్డిలోని 5500 పేద ప్రజలకు 80 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇప్పించాను– ఆ రోజు మీకు అలియాబాద్, తోగర్ పల్లిలో నేను ఇప్పించిన స్థలాలను బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో వేరే పనులకు తీసుకు న్నారు– మీలో ఒక్కరైనా మీకు ఇచ్చిన స్థలాల గురించి పదేళ్లలో ఎందుకు ప్రశ్నించ లేదు– అందుకే మళ్ళీ మీకు 80 గజాల స్థలం ఇవ్వడానికి సంగారెడ్డి, కంది మండలాల్లో 200 ఎకరాల స్థల సేకరణ చేయడానికి కలెక్టర్ తో కూడా మాట్లాడాను– ఈ జనవరి నెల నుండే ప్రాసెస్ స్టార్ట్ చేస్తున్న.. వచ్చే నవంబర్ వరకు ఒక కొలిక్కి తీసుకొస్తాను.. భూసేకరణ కాగానే మళ్ళీ మీతో మీటింగ్ పెడతా–సర్టిఫికెట్లు లేనోళ్లు సైతం మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోండి?– వెయ్యి నోటు కోసం.. క్వార్టర్ సీసా కోసం మీ జీవితాలను ఆగం చేసుకున్నా రు.. మళ్ళీ ఆగం కాకండి – ప్రతీ నెల 5 వేల రూపాయలు ఇంటి కిరాయి చెల్లిస్తే.. ఏడాదికి 60 వేలు.. పదేళ్లకు 6 లక్షలు నష్టపోయారు .. – ఆరోజే మీరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే ఈ 6 లక్షల రూపాయలు మీకు మిగిలేవి కదా– నన్ను ఒడగొట్టారని నేను ఏనాడు బాధపడలేదు.. ఒక రకంగా మంచి పనే చేశారు..– నేను ఓడిపోవడం వల్ల నా భార్య నిర్మల కార్పొరేషన్ చైర్మన్ అయ్యింది– నాలుగున్నరేళ్లు నేను పైసలు పంచుతా.. నా దగ్గర డబ్బులు ఉంటాయి..– కానీ ఎన్నికలప్పుడే పైసలు ఉండవు.. నాకు అదే శాపం– వాళ్ళ లాగా నేను కూడా ఓటుకు వెయ్యి ఇయ్యామంటే ఇస్తా.. కానీ నాది అలా ఆలోచించే స్వభావం కాదు.... పదేళ్లు అధికారం లేదు. ఇప్పుడు అధికారం లో ఉన్నా, నా మాట చెల్లుతది, సీఎం రేవం త్ రెడ్డి నేను చెబితే వింటడు....జగ్గారెడ్డి గా నేను మాట ఇస్తు న్నా...సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడి కి 80 గజాల స్థలం ఇస్తానన్నారు.

# టోకెన్లు లేని భక్తులకు 20 నుంచి 24 గంటల్లో సర్వదర్శనం

తిరుమల జనవరి 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కష్ట నివారణ గోవిందా.. ఆపద్బాంధవ గోవిందా అంటూ భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 నుంచి 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.శుక్రవారం 78,733 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 31,146 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.41 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



రాజన్న సిరిసిల్ల, జనవరి 17: నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని అర్హులైన 59 మందికి,పట్టణ పరిధిలోని అర్హులైన 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు..

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com